
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 27, డిసెంబర్ 2024 16 పేజీలు



## యాదగిరీశుని సేవలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

-గిరిప్రదక్షిణ చేసిన ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల

16లో...



# నిఘా నీడలో.. ఇంటర్ ప్రాక్టికల్స్

## సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు





- ప్రశ్న పత్రాలపై క్యూఆర్ కోడ్
- జిల్లా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల బండిల్స్
- లీకైతే గుర్తించేలా చర్యలు
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మాత్రమే సీసీ కెమెరాల నీడలో పకడ్బందీగా నిర్వహించేవారు. ప్రశ్న పత్రాలను కెమెరాల సమక్షంలో ఓపెన్ చేసేవారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలు కూడా నిఘా నీడలో నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. ప్రాక్టికల్ పరీక్షల్లో ఇష్టానుసారంగా మార్కులు వేసుకోవడం జరుగుతుందని గుర్తించిన ఇంటర్ ఉన్నత అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాల ల యాజమాన్యాలు విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించకుండానే వచ్చిన అబ్జర్వర్ తో కుమ్మక్కై ఎక్కువ మార్కులు వేయించుకున్నట్లు ఇంటర్ విద్యాశాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో సీసీ కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించేందుకు

2లో..

# యాదాద్రి దేవస్థానంలో నిబంధనలు భక్తులకేనా ..?

### -ప్రభుత్వ విప్ బీర్ల, దేవస్థాన ఈవోపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆలయంగా మారుస్తున్నారని, క్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ, ఆలయ ఈవో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ ఆరోపించారు.



16లో...



# భారతగడ్డపై ఎర్రజెండాకు.. వందేళ్లు

- పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎర్రజెండా
- పేద ప్రజలకు అండ సిపిఐ జెండా
- దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి

**దేవరకొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి అన్నారు. సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలో సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాని ఎగుర వేసి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి



2లో..

# నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రాక్టికల్ మార్కులు కూడా ఉపయోగపడుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టం చేస్తున్నారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగిన విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్స్ లో మంచి మార్కులు ఇవ్వనున్నారు. ప్రాక్టికల్స్ లో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా నే మార్కులు ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతము విద్యార్థులకు వేసిన మార్కులు బోర్డు పోర్టల్లో నమోదు సీసీ కెమెరాల నడుమ జరిగేది. ఈసారి ప్రయోగశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మార్కులు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించారు. మార్చి 5 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం కూడా ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రాక్టికల్ మెటీరియల్ కొనుగోలుకు 25వేల రూపాయలు మంజూరు చేసింది. పరికరాలు లేక విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వము నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. విద్యార్థులతో ప్రాక్టికల్స్ ప్రయోగశాలలో మంచిగా చేయించి ప్రయోగ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలన్నదే ప్రభుత్వము అధికారుల లక్ష్యం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 31 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు జూనియర్ కళాశాల లు కూడా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 13 ప్రభుత్వ జూనియర్ కళాశాల లు, సూర్యాపేట జిల్లాలో ఏడు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అన్ని కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు నీడలో జరగనున్నాయి. ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో నాలుగు నుంచి 8 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిని ప్రశ్న పత్రాలు తెరిచే గదుల్లో, కారిడార్, కళాశాల భవనాల చుట్టుపక్కల ఏర్పాటు చేస్తారు. ప్రశ్నాపత్రాలు వర్షానికి తడవకుండా ఈసారి బండిల్సును లో డెన్సిటీ పాలిథిన్ బ్యాగుల్లో పంపనున్నారు. సదరు బండిల్స్ మధ్యలో తెరిచిన తిరిగి అతకవు. ఈ నేపద్యంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు గుర్తించే అవకాశం ఉంది. ఇంతకుముందు ప్రశ్నాపత్రాల బండిల్స్ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు తీసుకొచ్చి అక్కడ నుంచి పరీక్షలకు ఐదు రోజుల ముందు ఆయా కళాశాలల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు పంపేవారు. ఈసారి మాత్రం ఆయా జిల్లా కేంద్రాలకు పంపనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ప్రశ్నాపత్రాలు లీక్ అవుతే గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ ముద్రిస్తారు. ఏ పరీక్షా కేంద్రం నుండి ప్రశ్నాపత్రం లీక్ అయిందో సదరు సీరియల్ నెంబర్ ఆధారంగా వెంటనే గుర్తించే అవకాశం ఉంది. క్యూఆర్ కోడ్ లో వివరాలు పూర్తిగా పేర్కొంటారు. ఇది ఇలా ఉండగా ప్రయోగ పరీక్షలకు వారం రోజులు ముందుగా విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసేవారు. ఈసారి నెల రోజులు ముందుగానే హాల్ టికెట్లు ఇవ్వనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. హాల్ టికెట్ జారీ కాగానే విద్యార్థుల మొబైల్ నెంబర్లకు మెసేజ్ అందుతుంది. ఒక్కొక్క విద్యార్థి నుండి రెండు ఫోన్ నెంబర్లు తీసుకుని రెండింటికి మెసేజ్లు పంపుతారు. పరీక్షల సమయంలో సమస్యలు ఏర్పడితే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు హాల్ టికెట్లపై హైదరాబాద్ ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్ తో పాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారుల ఫోన్ నెంబర్లు ముద్రిస్తారు. దీంతో విద్యార్థులు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం నుండి నూతన విద్యా విధానం అమలు కానుంది. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు కొనసాగుతుంది.

దీంతో సంస్కరణలు ప్రవేశపెట్టి ఇప్పటినుంచే పరీక్షల విధానాన్ని మరింత కట్టుదిట్టం చేసే విధంగా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనేది స్పష్టం అవుతుంది. ప్రాక్టికల్ పరీక్షలకు మరో నెల రోజుల వ్యవధి ఉన్నందున లెక్చరర్స్ విద్యార్థులతో ప్రయోగాలు చేయించి పరీక్షలకు సిద్ధం చేయటం మంచిదని పలువురు పేర్కొంటున్నారు. దొడ్డి దారిలో వెళ్లి మార్కులు పొందే బదులు ఇప్పటినుంచే విద్యార్థులకు ప్రయోగాల పట్ల అవగాహన పెంపొందించి పరీక్షలకు సిద్ధం చేస్తే మంచి మార్కులు పొందవచ్చు.

ఇంగ్లీష్ తోపాటు భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.



# రెవెన్యూ అవకతవకలపై మంత్రి ప్రత్యేక దృష్టి

## ఆకస్మిక తనిఖీతో అధికారులు షాక్

## గైర్హాజర్ అధికారులపై ఆగ్రహించిన మంత్రి

దమ్మపేట రూరల్, డిశంబర్ 26, ప్రభాతవార్త



ఆయన కు కోపం వచ్చింది. దానికి తోడుగా ఫిర్యాధులు అందాయి. దీంతో ఆకస్మికంగా మండలంలోని రెవిన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డుల అవకతవకలపై ఆరా తీస్తుంటే అధికారులకు ముచ్చెమటలు పట్టాయి. మంత్రి వస్తున్నరనే సమాచారంతో సెలవులపై వెళ్ళిన పలువురి పై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహించారు. ఈ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నత శాఖాధికారులను ఆదేశించారు. గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలు ఫిర్యాధులు అందిన నేపథ్యంలో ప్రక్కనే ఉన్న రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా కనిఖీ చేశారు. కార్యాలయంలోకి వస్తున్నట్లు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా నేరుగా తన కారును లోనికి తీసుకువెళ్ళారు. వెంటనే కార్యాలయంలోకి మరెవరూ రాకుండా గేట్లు మూయించారు. తనంనతట తానుగానే తహశీల్దార్ , రికార్డు రూమ్ లను పరిశీలించారు. రికార్డులను బీరువాలనుండి నేరుగా తానే తీసుకొని అనుమానం వచ్చిన వారికి , ఇటీవల రిజిస్ట్రేషన్ లు ఐన వారికి నేరుగా ఫోన్ కాల్స్ చేసి వివరాలను సేకరించారు. ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన అవకతవకలపై పలు విధాలుగా అరా తీశారు. తప్పుడు మార్గంలో పేద రైతులనుండి వ్యవసాయ భూములకు ధర్జాగా పట్టాలు పొందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్లపై నేరుగా బాధితులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. తాను పర్యటనలో ఉన్నాని తెలిసి విధులకు హాజరుకాని వారి పై అధికారికంగా చర్యలు తీసుకోవాలని పై అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులకు షాక్ వచ్చినట్లుగా అయ్యింది. ఏదైనా పెద్ద మొత్తంలోనే అవినీతి కార్యకలాపాలు ఏమైనా జరిగాయా.... ?లేక అధికార దుర్వినియోగం జరిగిందా...? అనే అనుమానాలు పలువురిలో ఆసక్తికర చర్చలకు దారితీశాయి.ఎన్నడూ లేని విధంగా గతంలో చేసిన మంత్రులు సైతం కార్యాలయాలను తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేనందున ఈ విధమైన చర్చలకు అవకాశం చేకూరినట్లు పలువురు భావిస్తున్నారు. అంతేగాక దమ్మపేట పట్టణానికి చెందిన పలువురు ప్రైవేట్ వ్యక్తులు గతంలో ఫోర్జరీ సంతకాలు చేయించి నేరుగా తహశీల్దార్ పేర్లతో నకిలీ పట్టా పాస్‌బుక్‌లు పొందినవారిపై ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారని , వారికి మరలా ఏవిధంగా నూతన తెలంగాణ పట్టాదారు పాస్‌బుక్‌లు అందాయనే విషయంపై కూడా చర్చలు చేశారు. ఈ విషయంలో గతంలో ఇక్కడ చేసిన అధికారుల నుండి ,నాటి ఉన్నత స్థాయి అధికారుల వరకు వేటు పడే అవకాశాలు ఉన్నట్లు పలువురు సీనియర్ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రెవిన్యూ మంత్రి పొంగులేటి హయాంలో రెవిన్యూ వ్యవస్థ కొంతమేరకు ప్రక్షాళను చేయడం అనేది అక్షరసత్యంగా పరిస్థితులు గోచరిస్తున్నాయి. కార్యక్రమంలో మంత్రి వెంట ఖమ్మం ఎంపి రఘురాం రెడ్డి, స్థానిక ఎంఎల్‌ఏ జారే అధినారాయణ, నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ముఖ్యులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

నేటితో 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ. దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేటు రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, బీమారంగం, ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయీకరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించటంలోనూ, స్టీలు, సిమెంటు, దేశరక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో సిపిఐ నిర్వహించిన పాత్ర మరువరానిది, భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో ఆనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ దేశ, ఆర్థిక పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఆనాటి కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు భూపేష్ గుప్తా, హిరెన్ ముఖర్జీ, ఇంద్రజిత్ గుప్తా లాంటి కమ్యూనిస్టు మేధావులు విలువైన సూచనలు దేశాభివృద్ధికి అందించిన ఘన చరిత్ర సిపిఐది. మొదటిసారిగా 1952లో జరిగిన ప్రథమ పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ గారి కంటి ఎక్కువ మెజార్టీ పొందిన గొప్ప వ్యక్తి రావినారాయణరెడ్డితో పాటు 1957, 1962లోను తెలంగాణ ప్రాంతం నుండి గెలిచిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంటులోనూ అసెంబ్లీలోనూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం గళమెత్తిన సంగతి తెలుసు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు నిధులు నియామకంలో జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు పార్లమెంటులోనూ అసెంబ్లీలోను గళమెత్తిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సమస్యలపైన భూ సంస్కరణలు, ఇళ్ల స్థలాలు, పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై ఉద్యమాలు చేపట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా అంగీకారం తెలియజేసి తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, నాగార్జునసాగర్, శ్రీరామ్సాగర్ లాంటి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టుల కొరకు పోరాడింది. వెనుకబడిన ప్రాంతాలకు సాగు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని పరిశ్రమలను నెలకొల్పాలని ఉద్యమాలు చేపట్టింది సిపిఐ. వెనుకబడిన ప్రాంతాలకు కృష్ణాగోదావరి జలాలను మళ్లించాలని ఉద్యమాలు చేపట్టి సాధించుకున్నప్పటికీ నేటికీ ప్రాజెక్టులు పూర్తికాక నత్త నడకలో నడుస్తున్నాయి అని స్వతంత్ర భారతదేశంలో అనేక పార్టీలు ఉద్భవిస్తూ తెరమరుగు కావడం మనం చూస్తున్నాం. కానీ ధనస్వామ్యం, కార్పొరేట్ సామ్యం, రాజ్యమేలుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తన బలానికి తగ్గ విధంగా శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం పొందలేకపోయినప్పటికీ ఈనాటికి లక్షల మంది పార్టీ సభ్యులు, కోట్ల మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి, యువజనులు, మహిళలు, ఉపాధ్యాయులు, దళితులు, గిరిజనులు చిన్న సన్నకారు వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని,భారతదేశంలోని వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉన్నది. భారతదేశంలో నేడు విశృంఖలంగా తలెత్తుతున్న మత, జాతి, కుల వైరుధ్యాల, కార్పొరేట్ సంస్థలు అంతులేని దోపిడీ నేపథ్యంలో సమగ్రత, సమైక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వంతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య భారత్ కొరకు నిలకడగా ఉద్యమిస్తూ ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ 100 వసంతాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నల్లగొండలో పట్టణంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన, సాయంత్రం 3 గంటలకు ఎన్.జి.కాలేజి గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుందని దేవరకొండ నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఈ సభకు తరలిరావాలని అయన అన్నారు .ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండ మండలంలోని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పార్లపల్లి కేశవ రెడ్డి, మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి, కిన్నెర యాదయ్య , జక్కా మాధవరెడ్డి, పందుల యాదయ్య , నీలా వెంకటయ్య, ఎండి మైనోద్దీన్, నాయకులు సిపతి భూపాల్ రెడ్డి, సంకేపల్లి మోహన్ రెడ్డి, కానేమోని వెంకటయ్య, పాత్లావత్ గోపి, మద్ది వెంకటయ్య, జల్లెల్ల లింగం, ముడిగా మల్లయ్య, కాటం గోవర్ధన్, కడారి నర్సింహా, పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రధాని మోడీ దేశ ఐక్యతను నిర్వీర్యం చేస్తున్నారు

## సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

:భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు గ్రామ గ్రామాన సిపిఐ సమావేశాలు నిర్వహిస్తున్నామని డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్.జి కాలేజీ గ్రౌండ్ లో జరిగే సిపిఐ 100 సవంత్సరాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొండమల్లేపల్లి, చెన్నారం, చింతకుంట్ల, చెన్నంనేని పల్లి గ్రామాలలో సీపీఐ జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ గ్రామన సీపీఐ సభ్యత్వాల నమోదును ముమ్మరం చేశామన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ సిపిఐ మనదేశంలో పేద బడుగు బలహీన వర్గాలను చేరదీసి వారి అభ్యున్నతి కోసం కుల మత వర్గ తేడాలు లేని సమ సమాజం కోసం పోరా డిందన్నారు. సమాజంలో జమీందారీ జాగీర్దారీ వ్యవస్థలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య పెత్తం దారులు పేదలు, పేద రైతాంగంపై సాగిస్తున్న దౌర్జన్యాలను




అరికట్టాలన్నారు. మనువాదులు ధ్వంసం చేయాలని చూస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కుల మతాల పేరులో దేశ ప్రజల మధ్య చిచ్చురేపే మత విద్వేషాలకు వ్యతిరేకంగా సిపిఐ అనేక దశాబ్దాలుగా పోరాడుతోందని నేడు కూడా కేంద్రంలోని బీజేపీ అటువంటి శక్తులు పెచ్చరిల్లిపోతున్న నేపద్యంలో మరోసారి మత ఉన్మాదాన్ని పెరిగిపోకుండా భిన్నత్వంలో ఏకత్వంగా బహుళ మతాలు కులాలు అన్నదమ్ముల వలె కలిసి జీవిస్తున్న మనదేశంలో అందరినీ గౌరవించే విధానాన్ని కొనసాగించుటకు, దేశంలో వామ పక్షవాదులను లౌకిక శక్తులను ఇండియా కూటమిగా ఏర్పాటు చేసి కేంద్రంలో ప్రభుత్వాన్ని స్థాపించుటకు సిపిఐ నిరంతరం శ్రమిస్తోందన్నారు.ప్రభుత్వం త్వర తగతిన ఎస్ఎల్బిసి, పెండ్లిపాకుల ప్రాజెక్ట్ , కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పార దర్శకత పాటించి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్లను 4 కుదించి కార్మికుల స్వేచ్ఛను హరించిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిం దన్నారు. మోడీకి అదాని పై ఉన్న ప్రేమ నిరుపేదలపై, రైతులపై లేదన్నారు.డిసెంబర్ 30న జరిగే బహిరంగ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి శేఖరాచారీ, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, చరణ్ రెడ్డి, సోమ్లా, ధర్మయ్య, వెంకటయ్య, వీరస్వామి, ఇద్దయ్య, లక్ష్మయ్య, కాశయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో వకీల్ సాబ్ సూపర్ ఉమెన్ సరళ, సహస్రల సందడి

*కోదాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*


పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్ సినిమా ఫ్రేమ్ సూపర్ వుమెన్ సరళ, పద్మావతి కళ్యాణం ఫేమ్ సహస్ర లు బుధవారం రాత్రి కోదాడలో ఒక ప్రైవేటు ఫంక్షన్ లో సందడి చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు మాలతీ ల పుత్రిక సాయి శ్రీ సందీపుల వివాహానికి అతిధులుగా హాజరయ్యారు. వివాహ సమయంలో బంధుమిత్రులు, పద్మావతి కళ్యాణం సీరియల్ అభిమానులు సినీ తారలతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా సహస్ర, సూపర్ వుమెన్ సరళ లు మాట్లాడుతూ కోదాడ పట్టణానికి వచ్చి మా అభిమాన మహిళలను కలవడం ఎంతో ఆనందంగా ఉందని, కోదాడ ప్రాంతానికి సినీ లోకానికి ఓ ప్రత్యేక అనుబంధం ఉన్నదని ప్రముఖ హాస్య నటుడు దివంగత వేణుమాధవ్, గురు సమానులు గుడిబండ కాంతారావు జన్మించిన ప్రాంతం కావడం తో వారిని స్మరించుకున్నట్లు తెలిపారు. ఈ వివాహానికి మరో ముఖ్య అతిథి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కొండపల్లి జ్యోతిర్మయి అన్నమాచార్య కీర్తనలతో అలరించారు. సినీ తారలతో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టి పి సి సి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, , డాక్టర్ జాస్తి సుబ్బారావు, జర్నలిస్ట్ సంఘ రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, బిజెపి నాయకులు నూనె సులోచన కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, కౌన్సిలర్ బతినేని హనుమంతరావు, షఫీ, గంధం యాదగిరి, లంకెల రమ నిరంజన్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 26:*



హాలియా మున్సిపాలిటీ రిటైర్డ్ ఉద్యోగస్తుల భవన్ నందుహాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు కీర్తిశేషులు దోరేపల్లి తరుణ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా దొరపల్లి తరుణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్రవెంకటరెడ్డి, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు నల్లగొండ సుధాకర్, అన్నపాక శ్రీనివాస్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, అంజద్ ఖాన్, హాజరి గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ జలీల్, సి.కె రమేష్, మండల ముస్లిం మైనార్టీ నాయకులు మక్బూల్, హాలియా మున్సిపాలిటీ బి.ఆర్.యస్ నాయకులు మీసాల అంజయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు గుంటక మధు సుదన్ రెడ్డి, కొట్టల శ్రీను, పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

*మునగాల డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని బరాకత్ గూడెంగ్రామంలోప్రసిద్ధిగాంచిన స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్థానికవెంకటేశ్వర స్వామి దేవాలయఅభివృద్ధికి లక్షల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. గ్రామంలోని స్థానిక పాలకమండలి సభ్యులు ప్రత్యేక దృష్టితో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా దేవాలయానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు, ఈకార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు వంగవీటి రామారావు, సాగర్ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ, దేవాలయ కమిటీనూతన చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, గ్రామస్తులు ఒరుగంటి రవి, కాసర్ల బోస్, కాలే సామెల్, చంద్రారెడ్డి, వీరారెడ్డి, పాషా వీరాచారి రామారావు కరుణాకర్ రెడ్డి,ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ చిన్నారి సాక్షిత మృతి

*రాజపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన మూడున్నర సంవత్సరాల చిన్నారి ఎర్ర సాక్షిత సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఏఎస్ఐ తాడూరి మైసయ్య వివరాలు తెలిపారు. ఈనెల 20వ తేదీన సాక్షిత తల్లి ఎర్ర స్వప్న ఇంట్లో "టీ" తయారు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వేడి "టీ" సాక్షిత ఒంటి పై పడడంతో తీవ్రంగా కాలిన సాక్షితను చికిత్స నిమిత్తం బోనగిరి ఆసుపత్రికి తరలించగా మరింత మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈనెల 20వ తేదీ నుండి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాక్షిత గురువారం మృతి చెందింది. సాక్షిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తాడూరి మైసయ్య చెప్పారు. ఎర్ర స్వప్న పరమేష్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉండగా సాక్షిత రెండవ కుమార్తె

# జిల్లా సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బొబ్బా కోటిరెడ్డి నియామకం

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



హుజూర్‌నగర్ పట్టణం లోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది బొబ్బా కోటి రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో గురువారం ఆయన పదవి బాధ్యత స్వీకరించారు ఈ సందర్భంగా బొబ్బా కోటిరెడ్డి మాట్లా డుతూ తన యొక్క సీనియార్టీ పరిగణ లోకి తీసుకుని ఈ పదవి రావడానికి సహకారం రాష్ట్ర మంత్రి వర్గీయులు శ్రీ ఎన్.ఉత్తమ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నట్టు తెలిపారు.. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రభుత్వ కేసులలో నిజాయతీగా పని చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు. తన నియమకానికి ఆశీస్సులు అందించిన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామి రెడ్డి,సహచర న్యాయవాదులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియమకం పట్ల మిత్రులు అన్నపరెడ్డి లక్ష్మారెడ్డి, నరాల కొండా రెడ్డి, చిలకల శ్రీనివాస్ రెడ్డి, కందిబండ నరసింహారావు తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# త్రాగు నీరు అందించండి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త*



గత నాలుగు రోజులుగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని ఎస్స కాలనీలో త్రాగు నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు ఁన్నారని కాలనీ వాసులు మేడి కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి స్పందించి తమ కాలనీకి త్రాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వే

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కొనసాగు తుంది. ఎండనకా వాననకా గ్రామ పంచాయితీ సిబ్బంది తమకు కేటాయించిన అభ్యర్థులను ఆరి నివాసాలకు వెళ్ళి కేటాయించిన అభ్యర్థుల వివరాలను కనుక్కుని వాటిని ఆప్‌లో నమోదు చేస్తున్నారు. ంవెన్యూ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కృషి చేస్తున్నా సమయానికి ఆప్ పూర్తి స్థాయిలో పనిచేయకపోవడంవల్ల వివరాల నమోదు ఆలస్యం అయి సమయానికి పని పూర్తి చేయలేకపోతున్నామని సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా కాసర్ల నిర్మల, వెంకన్న లు మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం 1872 దరఖాస్తుదారులకు గాను 1206 పూర్తి చేశామని, మిగతా 606 కూడా త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నా ఆప్‌లో జరుగుతన్న వివరాల నమోదు కొంతమేరకు ఆలస్యం అవుతుందని అన్నారు.కొన్ని సందర్భాలలో దరఖాస్తుదారులు లేకపోవడంవల్ల మరికొంత ఆలస్యం అవుతుందని అన్నారు.

# భారత రాష్ట్ర సమితి ధర్నా



**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

ఎత్తి పోతల పథకాల నిర్వహణలో భాగంగా గతంలో పనిచేస్తున్న పాత సిబ్బందిని కొనసాగిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టు కోమంటే తమపై గుడ్డ కాల్చివేయటం సమంజసం కాదని మండల భారత రాష్ట్ర సమితి పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానికంగా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉన్నదన్నారు. మేము సీఎం రిలీఫ్ ఫండ్. దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒకరి దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు నిరూపించిన నడిగూడెం నడిబొడ్డున ముక్కు నేలకు రాస్తామని అన్నారు.ఔట్సోర్సింగ్ అనేది ప్రభుత్వ సంస్థ కాదని ప్రభుత్వం నిబంధన పాటించలేదని సంబంధిత మంత్రి పాతవారికి ఐ టీ ఐ ఉంటే ఆపరేటర్లుగా. లేనివారికి వాచ్మెన్ గా లస్కర్లుగా అనుభవం ఉంటే ఎలక్ట్రిషన్లుగా తీసుకుంటామని ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. సీనియార్టీని గుర్తించిపాత వారిని కొనసాగిస్తూ కొత్తవారిని తీసుకోవాలన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గత ప్రభుత్వాలు కంటే ధాన్యాన్ని మూడింతలు ఉత్పత్తి చేసి దేశంలో తెలంగాణ నెంబర్ వన్ దాన్య గారంగా మార్చమని బి ఆర్ఎస్ ప్రభుత్వంలోని50వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తే ఎటువంటి నోటిఫికేషన్ వెయ్యకుండా ఎగ్జామ్ నిర్వహించకుండా తాము ఇచ్చాము అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కోదాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి అనేది శిలాఫలకాలకే పరితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్.మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్ మోలానా. ఎస్కే గౌస్.బుడే సాహెబ్. బడుగుల వెంకటేశ్. బి రవల్లి సుధాకర్ రెడ్డి. కలకొండ లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునగాల డిసెంబరు 26 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందిబండ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు కార్మికులకు అండగా ఉండే పార్టీ సిపిఐ అన్నారు.మండల కేంద్రంలోని చిలంచర్ల రఘునాథం స్మారక భవన్లో సిపిఐ 100 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేశారు.ఆవిర్భ వించిన నాటి నుండి నేటి వరకు పేద ప్రజల అట్టడుగు వర్గాల సమస్యల పై వివిధ రూపాల్లో పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. దేశ సంపదను కార్పొరేటు సంస్థలకు దారతత్యం చేస్తున్నారని అన్నారు. 50 సంవత్స రాల నుండి కార్మికులు సాధించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని ఆయన అన్నారు. డిసెంబర్ 30న నల్లగొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు మునగాల మండలం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, దేశ గాని శ్రీను, శేఖర్, గుండ గాని శ్రీను, శివ, మాల్సూర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం లో సిపిఐ జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగదనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని పునికి పుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది, పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కె రమేష్ యు శ్రీనివాస్ .కుమార్ .భాస్కర్ షేక్ రెహమాన్ .నాగరాజు .మోషిన్ ఎస్కే జానీ.సట్టు పార్వతిఅంజమ్మ.స్వాతి.గోప్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**మునగాల డిసెంబర్ 26 ప్రభాతవార్త** మునగాల మండల కేంద్రంలో వాసవి క్లబ్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో నూతన అధ్యక్షులుగా అర్వపల్లి ప్రవీణ్ కార్యదర్శి కందిబండ . సంతోష్ కోశాధి కారులగా బ్రహ్మదేవర అఖిల్ ల తో పాటు కమిటీ సభ్యుల ను ఏక గ్రీవంగా





అనుకున్నట్లు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కాపర్తి . మణి కంఠ అన్నారు, ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన బాధ్యతలు తీసుకున్న వారు కమిటీ నిబంధనల మేరకు నడుచు కోవాలన్నారు. సామాజిక కార్యక్రమంలో వాసవి క్లబ్ ముందంజలో ఉండే విధంగా చూసుకోవాల్సి న బాధ్యత నూతన కమిటీపై ఉందని తెలిపారు. పేదలకు సేవ చేయడంలో వాసవి క్లబ్ చేసే విధి విధానాలను వారికి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ వంగవేటి వెంకట గురుమూర్తి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ప్రసాద్ ,ఆర్యవైశ్య పెద్దలు వాస శ్రీనివాసరావ్ ,చక్క కిషోర్ ,చిల్లంచర్ల యశ్వంత్ వివిధ హోదాలలో ఉన్న అధికారులు , వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మండల పూజా కార్యక్రమాలు

**కోదాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**



పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మండల పూజా కార్యక్రమం వైభవంగా దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించ బడింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అగ్నిగుండం కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆలయం స్వామి శరణు ఘోష తోటి , భజనలతోటి మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురు స్వాములు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




# నేడు ప్రజా వేదిక

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త.**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజావేదిక నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తెలిపారు. నడిగూడెం మండలంలో ఒకటి ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి నివేదికలు సమర్పించిన నేపథ్యంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక తనిఖీ సెప్టెంబర్ 20 నుండి డిసెంబర్ 26 వరకు గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీ పూర్తి చేసిన తర్వాతే ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ఉపాధి సిబ్బంది, కూలీలు హాజరై ప్రజావేదికను విజయవంతం చేయాలని కోరారు.

# సామాజిక తనిఖీ

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ఉపాధి పథకం కింద చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి వివరాలు రాబట్టారు. అధికారులు వివరాలను నమోదు చేసుకున్నారు. ఏ ఏ పనులు పూర్తి చేశారు సమగ్రంగా విచారించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ ప్రజా వేదిక నిర్వహణలో భాగంగా మండలంలో సామాజిక తనిఖీలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా కళ్యాణ మండప నిర్మాణ పనులు

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దాతల సహకారంతో పనులు వేగవంతం అయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు దాతలను కలుస్తూ విరాళాలు సేకరిస్తూ కళ్యాణ మండప నిర్మాణ పనులను వేగవంతం చేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి కళ్యాణ మండపం ఉండాలనే ఉద్దేశంతో ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించి కార్యాచరణను రూపొందించారు. గురువారం స్లాబ్ వేసే పనులు కమిటీ సభ్యులు ప్రారంభించారు. సాధ్యమైనంత తొందరలో కళ్యాణ మండపాన్ని నిర్మించి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు కళ్యాణ మండప స్లాబ్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చారణల మధ్య స్లాబ్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సూర్య ప్రకాశరావు, దయాకర్, ఉపేందర్, మహేష్, లోకేశ్వరరావు, కొండా వెంకన్న, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగలు

మర్రిగూడ,డిసెంబర్26,ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు,కార్యకర్తలు జెండా పండుగలను ఘనంగా నిర్వహించుకున్నారు.100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మర్రిగూడ చౌరస్తాలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి పేదలపాలిట ఎర్ర జెండా ఎల్లవేళలా ఉంటుందని కొనియాడారు.సిపిఐ 100వ వార్షికోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్;నాయకులు బుర్ర శేఖర్,ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్,కొన్‌రెడ్డి గిరి,అయితేగోని వెంకటయ్య,ఇస్మల్ల మహేందర్,జక్కల అంజయ్య,మాదగోని నరసింహ,ఈద మారయ్య,కర్నాటి అంజయ్య,జిల్లా బాలకృష్ణ, కొమరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గరుడ స్థంభ ప్రతిష్ఠ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త మండలంలోని షాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీ కమలాత్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన నూతన గరుడ స్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం రోజు కార్యక్రమాన్ని పూర్ణాహుతితో పూర్తి చేశారు.ఉదయాన్నే కళాన్యాస హోమములు, స్వాతి నక్షత్ర యుక్త మకర లగ్నంలో గరుడ యంత్ర ప్రతిష్ఠ,గరుడ స్థంభ ప్రతిష్ఠ, దృష్టి కుంభం, మహానివేదన, భక్తులకు అన్నప్రసాదవినియోగం నిర్వహించారు.గ్రామస్తులంతా ఆలయం వద్దకు చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ నూతన గరుడ స్థంభానికి పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి లక్ష్మీ నర్సింహ్మాచార్యులు, అర్చక బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ విధానంపై అవగాహన

చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతులకు, కూలీలకు దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సేంద్రీయ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలోని పొలాలను చూపిస్తూ పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం, బయోచార్ ను పంట వ్యర్థాలతో రైతులే స్వయంగా తయారు చేసుకొని ఉపయోగించడం వలన కలిగే లాభాలను వివరించారు. మట్టిలో పేరుకుపోయిన రసాయనిక అవశేషాలను తొలగించడానికి, వరిసాగులో మిథేన్ వాయువు కాలుష్యాన్ని తగ్గించడానికి బయోచార్ ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, బొటానికల్స్ లో భాగంగా నీమ్ఆయిల్, పుడ్ స్ప్రే, అగ్నాస్త్రం, పచ్చిరొట్ట ఎరువులు, వాటి ఉపయోగాలను తెలిపారు. అనంతరం మహిళల సమానత్వం, స్వేచ్ఛ, సాధికారత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ క్లస్టర్ తోటకూరి లింగస్వామి, వి. శేఖర్, వినోద్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు జనగామ జిల్లా కలెక్టరేట్‌లో దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణగౌడ్ బహూకరించిన దుస్తులను జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తోపాటు పెద్దినారాయణగౌడ్ చేతుల మీదుగా గురువారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి, వ్యాయామ విద్యఉపాధ్యాయ సంఘ సభ్యులు మనోజ్‌కుమార్, హనుమంతరావు, అశోక్‌కుమార్, చందర్, శ్రీనివాస్, రమాదేవి, దిలీప్‌కుమార్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల పూజ



అభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి వారి 15వ మండల పూజ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం నిర్వహించారు. అనంతరం శబరిమల ఆలయం లో మాదిరిగా పంబ ఆరట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షస్వాములు, వందలాదిమంది భక్తుల నామస్మరణల మధ్య అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి పంచామృతాలతో పాటు పువ్వు, కనక, చందన భస్మాభిషేకాలతో అయ్యప్పను పూజించారు. ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, ఆలయ గురు స్వామి పూల గురు స్వామి, గాదగోని వెంకన్న గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టంగూర్ లాంటి మండల కేంద్రంలో 15 ఏళ్ల క్రితమే అయ్యప్ప స్వామి వారి ఆలయం నిర్మించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఆలయ అధ్యక్షుడు పోగుల నరసింహ, ప్రధాన కార్యదర్శి పొట్లబత్తుల కృష్ణమూర్తి, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, అయ్యప్ప గురు స్వాములు కానుగు లక్ష్మీనారాయణ, కొంపెల్లి నరసింహ, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యన్ భజన బృందం పిల్లలమర్రి ఉపేందర్ భక్తి గీతాలు భక్తులను పరవశ్యంలో ముంచాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా అమిత్ రెడ్డి

కన్నుల పండుగగా వివాహ వేడుక

భారీగా హాజరైన డిండి గ్రామస్తులు

**డిండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త** డిండి మండల కేంద్రంలోని వంగాల అనసూయమ్మ ఫంక్షన్ హాల్ లో గురువారం డిండి మాజీ సర్పంచి, మత్స్య సహకార సొసైటీ చైర్మన్ మేకల సాయమ్మ కాశన్న కూతురు అశ్విని నరేష్ ల వివాహ వేడుకకు రాష్ట్ర పాల డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన వివాహ వేడుకకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహతో పాటు డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, యాదగిరిరావు, దేవేందర్ నాయక్, . నల్లగాను జానీ యాదవ్ లతో పాటు జిల్లాలోని పలువురు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్



కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా డిండి మండల కేంద్రానికి మేకల సాయమ్మకాశన్న మాజీ సర్పంచ్ కావడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు పార్టీలకు, కులాల కతీతంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



గోదా రంగనాయకుల కళ్యాణానికి ముందు శ్రీమన్నారాయణుడిని ప్రసన్నం చేసుకోడానికి గోదా దేవి చేసిన ధనుర్మాస వ్రతాన్ని ఆచరించడం వలన కన్నె పిల్లలకు మంచి భర్త లభించడం, గ్రామం సుభిక్షంగా ఉండడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధానార్చకులు కారంపూడి వెంకటాచారి అన్నారు.ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో ధనుర్మాసోత్సవాలను ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.తెల్లవారుఝామునే తిరుప్పావై పాశుర పఠనం,విష్ణుసహస్రనామ పారాయణం, సాయంసంధ్యా సమయంలో పారాయణాలు నిర్వహిస్తున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పారాయణాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆయన అన్నారు.కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పోరాటాల చరిత్ర గలిగినది సిపిఐ

బహిరంగసభను జయప్రదం చేయాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త** భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఏర్పడి నేటికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నల్లగొండలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ పిలుపునిచ్చారు.గురువారం 100 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.దేశ స్వాతంత్ర్య సమరంలో వేలాది మంది ప్రాణాలు బలిదానం చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో 4500 మందిని బలిదానం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని ఆయన అన్నారు.గత 100 సంవత్సరాలూ సిపిఐ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు వారి హక్కుల కొరకు రైతుల వ్యవసాయ కార్మికుల మహిళల సమస్యలపైన రాజీలేని పోరాటాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి వేంపటి శ్రీనివాస్, సంగిశెట్టి శ్రీనివాస్, తొడుసు సైదులు, సీలోజి వెంకటయ్య, బోద మల్లేష్, మట్టిపల్లి మల్లయ్య, దుబ్బ నర్సింహ్మా, శ్రీపతి స్వామి, సారగండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేందర్ - ఉమర్

*జనగామ టౌన్, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :* ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జనగామ జిల్లాకు చెందిన చివర్ల మహేందర్, ఎండి.ఉమర్‌లను నియమించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మహాసభలు సిద్దిపేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర మహాసభలలో విద్యారంగ తీర్మానాలతోపాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గంలో జనగామ జిల్లాకు చెందిన మహేందర్, ఎండి.ఉమర్ కమిటీలోకి తీసుకుంటున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా. జానారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. చివర్ల మహేందర్ జనగామలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతుండగా, ఎండి.ఉమర్ జనగామలోని ఒక ప్రైవేట్ కళాశాలలో బిజెడ్‌సి మొదటి సంవత్సరం





చదువుతున్నారన్నారు. గతంలో వీరు కళాశాల ప్రెసిడెంట్‌గా నగర ఉపాధ్యక్షులుగా పనిచేశారని రాబోయేరోజులలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామలో ఉన్నత స్థానాలకు తీసుకెళ్తారని విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తారని నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలోకి వీరిని తీసుకుంటున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి తెలిపారు. అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనటువంటి మహేందర్, ఉమర్ మాట్లాడుతూ కళాశాలలో చిన్న కార్యకర్త స్థాయి నుండి ప్రతినిత్యం మమ్మల్ని ప్రోత్సహిస్తూ మాయొక్క ప్రతిభను గుర్తించి మాకు ఒక అవకాశం ఇచ్చినటువంటి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, తోటి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి జనగామ జిల్లాలోనే ఏబీవీపీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి మహేందర్, ఉమర్‌లకు నితిన్, నితీష్, వంశీ, కార్తీక్ తదితరులు అభినందనలు తెలిపారు.

# నాణ్యమైన సరుకులు అందించాలి

## పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి



**చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కొనుగోలుదారులకు తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందించాలని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామా నికి చెందిన మామిడి అనురాధ యాదయ్య దంపతులు ఆగ్రామం నుండి పేరేపల్లికి వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన అను సూపర్ మార్కెట్ ను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఏనుగు పద్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంతటి నర్సింహ్మా గౌడ్, సుంకరి రాంరెడ్డి, జనగాం సత్యనారాయణ, మేడి రాములు, మేడి నర్సింహ్మా, మేడి రాజు, గోలి నరేష్, అందె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బచ్చన్నపేట, డిసెంబరు26 (ప్రభాతవార్త) :*



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1986-87 జిల్లా పరిషత్ పాఠశాల కొన్నే బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం రేణుకాఎల్లమ్మ దేవాలయం భువనగిరి దగ్గర నిర్వహించారు. 37సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అందరూ ఒక్కచోట చేరి వారి గతస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బాల్‌రెడ్డి , మల్లారెడ్డి, నారాయణ, నరసింహారెడ్డి, భిక్షపతి, రమేష్, అశోక్, అయోధ్య, రవీందర్, రమణ, సరస్వతి, ఉమ, దేవేంద్ర, లక్ష్మీ, కేశమ్మ, ధర్మజ్ఞ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*దేవరుప్పుల, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :*



ధర్మాపురం లక్ష్మణ్‌తండాకు చెందిన హర్వెస్టార్ ట్రాక్టర్ డ్రైవర్ బానోతు రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌పై నుండి పడి మృతిచెందాడు. గురువారం హర్వేష్టర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.26వేలు ఆర్థిక సహాయాన్ని బానోతురాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్టర్ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు రమేష్, యాకన్న, అఖిల్, రవి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వీరన్న, ట్రాక్టర్ ఒనర్స్ వీరు నాయక్, రవి, జెహిందర్, మహేష్, వీరన్న కిషన్, దేవ, సంజీవ, వాసు, జాంబ రమేష్, మిట్యా అశోక్, భద్రు, శ్రీను, రవి, రాంచంద్రు, వెంకన్న, ప్రశాంత్ కుమార్, రవీందర్, పర్చు, శాంక్రు, నరేష్, విరేష్, అనిల్, రమేష్, రవి, మల్య తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుడుంబా పట్టివేత

*తరిగొప్పుల, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :* మండలపరిధిలోని బొత్తలపర్రె గ్రామంలో గురువారం పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన భూక్య సమ్మి (50) అనే మహిళ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ చేసి విక్రయిస్తుందని సమాచారం తెలుసుకొని ఆమె వద్ద 4లీటర్ల సారా పట్టుకొని సీజ్ చేసి సమ్మిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జి.శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వ నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య

*జనగామ, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :*



ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా అక్రమ అరెస్టులు చేయిస్తుందని, హామీల అమలుకోసం ప్రశ్నిస్తున్న నాయకులపై అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నారని, నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టులు చేస్తున్నారన్నారు. అరెస్టులకు భయపడేవారు ఎవరూ లేరని ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని, శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

# ఆలయ ప్రధాన అర్చకులు అద్దంకి తాతాచార్యులు మృతి

*లింగాలఘణపురం, డిసెంబరు26 (ప్రభాతవార్త) :*



లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారు శ్రీనివాస కాలనీ దాసాంజనేయ ఆలయప్రధాన అర్చకులు శ్రీమాన్ అద్దంకి తాతాచార్యులు(64) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురానికి చెందిన తాతాచార్యులు గత 20 సంవత్సరముల నుండి జనగామ పట్టణ ఏబీవీ కళాశాలలో సంస్కృత అధ్యాపకులుగా విధులు నిర్వర్తించారు. ఆయన పార్థివదేహానికి శ్రీనివాస కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్ కార్యవర్గంతోపాటు ఎ.బి.వి. జూనియర్ జూనియర్ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, నరసింహారావు, అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

*మరిపెడ, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎన్నికల హామీలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచన చేసి ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కొక్కు శ్రీదేవి, ఐద్వా మండల నాయకురాలు బాజాల రాజన్న, ఎల్లమ్మ, వెంకటమ్మ, అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

## ఇద్దరు యువకులు మృతి





**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన నెంబరబోయిన దుర్గారావు (26) శీలం ఉపేందర్ (24) లు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వారి సమీప బంధువులను పరామర్శించి తిరిగి వెళ తుండగా బైక్ అదుపుతప్పి గోపాలపురం గ్రామంలో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ని వారి పల్సర్ బైక్ తో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం అందించి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ వారు చికిత్స పొందుతూ మృతి చెందారు.

# భాజపా బలోపేతానికి కృషిచేయాలి

*బచ్చన్నపేట, డిసెంబరు26 (ప్రభాతవార్త) :*

బీజేపీపార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో బీజేపీ సభ్యత్వాలనుపెంచి భాజపా బలోపేతానికి కృషి చేయాలని పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ మండలఅధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోయే సర్పంచ్, జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో భాజపా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అసలైన ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీపార్టీ అని, కార్యకర్తలు గ్రామస్థాయిలో బిజెపి సభ్యత్వాలను పెంచి భాజపా బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కక్కర్ల గణేశ్, నాయకులు నర్సింలు, రాంబాబు, మల్లేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పుడమిరత్న జాతీయ సేవా పురస్కారం అందుకోనున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా

ఖమ్మంలో సేవ పురస్కారాన్ని అందుకోనున్న లిటిల్ సోల్జర్స్

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 26** నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు గాను పుడమిరత్న జాతీయ విశిష్ట సేవ పురస్కారం ఎంపిక చేసినట్లు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి తెలిపారు. గత 6 సం.లుగా చిన్నారుల వైద్యానికి సహాయం అందించటం, నిరుద్యోగులకు ఉచిత స్టడీ హాల్, అనాధ ఆశ్రమాలకు చేయూత, నిరుపేదలకు జీవనోపాధి కల్పన, రక్తం అందించటం ఇలా మరెన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు గాను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా ఆదివారం ఖమ్మం లో ఈ విశిష్ట సేవా పురస్కారం అందుకోనున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్ మాట్లాడుతూ అందరి సహకారం, ఆశీర్వాదం వలనే ఇది సాధ్యం అయ్యిందని, సేవని గుర్తించి అవార్డు రావటం



సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 2025 సం.లో కూడ ఇంకా ఇలా సేవలు అందిస్తామని, సేవలోనే సంతృప్తి ఉంటుందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**చిట్యాల, నల్లగొండ: డిసెంబర్ 26, ప్రభాతవార్త** నిరుద్యోగుల ఉద్యోగ



నియమాకాల ధరఖాస్తు ఫారాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్, వడ్డగాని మహేష్ డిమాండ్ చేశారు. చిట్యాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. ఆంబేద్కర్ విగ్రహానికి గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో ఉద్యోగ నియామక ఫారాలపై జిఎస్టి పన్నును వెంటనే ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిరుద్యోగులపై పన్ను భారం వేయటం తగదన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలను ఇవ్వకుండా ఉద్యోగ ధరఖాస్తు ఫారాలపై జీఎస్టీ పన్ను భారాన్ని మోయటాన్ని ఉపసంహా రించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్. నాయకులు ఆవిశెట్టి కిరణ్, జిట్ట సురేష్, జోగు గణేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బెర్ద లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి గురువారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు వారు హాజరై లింగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, దశదినకర్మకు రూ. 5వేలు నగదును ఆమె ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు ఏనుగు పద్మారెడ్డి, శ్రీఆంజనేయ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, చింతకింది వెంకటేష్, గోలి నరేష్, దొండ యాదయ్య, అరూరి పాండు, గోలి ఆంజనేయులు, వట్టిపెల్లి మల్లేష్, బైకాని మహేష్, గుర్రం ఆంజనేయులు, మిరియాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు దుప్పట్ల పంపిణీ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ పరిసరాల్లోని యాచకులకు గురువారం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆసంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చలి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న యాచకులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న మేడి హరికృష్ణను అభినందించారు. ప్రతిఒక్కరిలో సేవాగుణం అవసరమని, చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరాశ్రయులు, యాచకులకు ప్రతిఒక్కరు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేసి తమ ఉదార స్వభావాన్ని చాటాలని హరికృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల కనకదుర్గమ్మ ఆలయ మాజీ చైర్మన్ యిమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, సేవా సంస్థ సభ్యులు గడగోజు ఏల్లాచారి, జాల నరేష్, ఓర్సు శ్రీధర్, అంజనపల్లి శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఏజెంట్ బొడిగె లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ ను గురువారం స్థానిక సుశ్రుత గ్రామీణ వైద్యులు గంగాపురం సత్యనారాయణ, చిట్టిపోలు రాజశేఖర్, బంగారు రుద్రముఖాచారి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీలు, యువజన, కుల సంఘాల నాయకులు, ఖాతాదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




## ఘనంగా వేముల వారి పెండ్లి సందడి

పాల్గొన్న వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 26** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోదరుడి కుమార్తె వేముల అరణ్య సోదరి కుమారుడు వంటేపాక రాజు వివాహ వేడుక గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.., ఇట్టి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, లీళిశిళీ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తెలంగాణ రాష్ట్ర డెయిరీ ౕచెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ మాజీ ౕచెర్మన్ నేతి విద్యాసాగర్, నియెజకవర్గ ప్రజా ప్రతినిదులు, నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## చార్లెజ్ బాబ్బేజ్ 233వ జయంతి వేడుకలు.

*చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



చిట్యాల పట్టణంలోని సిట్ సొల్యూషన్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబ్బేజ్ 233 జయంతి వేడుకలను గురువారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ ను ఆ శిక్షణ సంస్థ డైరెక్టర్ గంజి శ్రీరామ్ కట్ చేశారు. ఆనంతరం చార్లెస్ బాబ్బేజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో గట్టోజు యశ్వంత్. విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ వార్షికోత్సవం

**చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త** చిట్యాలలో గురువారం సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ పతాకాన్ని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీట్లు, ఓట్లుతో సంబంధం లేకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజకీయాలు కొనసాగిస్తున్నారన్నారు. పేదల పక్షాన సిపిఐ పార్టీ నిరంతర పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎం.డి.అక్బర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు జహంగీర్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.షరీఫ్. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోల్గూరి లింగయ్య, దండిగ నర్సింహ్మా, గుండాల సత్తయ్య. దేశగొని బాలరాజు, దేవేందర్, అంజయ్య పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు

**ఈనెల 28న నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ జోడో ర్యాలీ**

**సాయంత్రం 5 గంటలకు క్లాక్ టవర్ సెంటర్ లో సభ**

**హాజరు కానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నేతలు**



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 26*

కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 28న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తెలిపారు. గురువారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139 వ వ్యవస్థాపనోత్స వానికి సంబంధించి పోస్టర్ ను నల్లగొండ,తిప్పర్తి,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి లక్ష్మయ్య, జూకూరి రమేష్, గడ్డం అనుఫ్ రెడ్డిలతో కలిసి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 28న మధ్యాహ్నం 3 గంటలకు ఎన్జీ కళాశాల నుంచి శివాజీ నగర్, రామగిరి, బస్టాండ్ మీదుగా క్లాక్ టవర్ వరకు కాంగ్రెస్ జోడో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు క్లాక్ టవర్ సెంటర్ లో సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిందని స్పష్టం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతతత్వంతో ప్రజలను రెచ్చగొడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో పార్టీ దేశానికి చేసిన సేవలను వివరించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ జోడో ర్యాలీ, బహిరంగ సభకు నల్గొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, విళీగీ, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కిన్నెర అంజి, జూలకంటి సైదిరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్గొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ బాబా, యువజన కాంగ్రెస్ నలగొండ మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, కనగల్ మండల అధ్యక్షుడు కట్టబోయిన పవన్ కళ్యాణ్, కంచర్ల ఆనంద్ రెడ్డి, ఎండి అజ్జు, బొడ్డుపల్లి రాజేష్, బైరు ప్రసాద్, ఆవుల నందిని తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 17వ రోజు సమ్మె

**అరటి పండ్లు అమ్ముతూ నిరసన వ్యక్తం**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** డిసెంబర్ 26సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 17వ రోజు సమ్మెలో భాగంగా స్థానిక జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు అరటి పండ్లు అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు. ఏళ్లుగా కష్టపడి చదివినా 20 ఏళ్ల సర్వీస్ ఇచ్చినా ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతాభావంలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సేవలను గుర్తించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం వెంటనే రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగులపైన నాయకులపైన చేస్తున్న పోరాటం పైన తన సొంత న్యూస్ చానల్ లో శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొలుగురు కృష్ణ బొమ్మగోని రాజు తీవ్రంగా ఖండించారు. వెంటనే తీన్మార్ మల్లన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్షమాపణలు చెబుతూ తను చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనుక తీసుకోవాలని కోరారు. దీక్షకు మద్దతు గా ధర్మా టీచర్స్ యునియన్ ప్రధాన కార్యదర్శి నగేష్ మహారాజ్ హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు గుమ్మల మంజుల ముఖ్య సలహాదారులు ఎం నీలాంబరి, వసంత ,యాదయ్య, చందపాక నాగరాజు, వెంకటకృష్ణ , చేపూరి పుష్పలత, నాగభూషణ చారి, రాజేంద్రప్రసాద్ , బి సైదులు, మొయిజ్ ఖాన్, భిక్షం,చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# పేదలున్నంత వరకు ఎర్ర జండా

**సీపీఐ నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి**

**డిండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త** 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ )100వ, సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గురువారం డిండి మండలంలోని గ్రామాల్లో సీపీఐ ఎర్ర జండాలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దిన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి లు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందనీ, స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర కలిగిన సీపీఐ దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు.ప్రజా సమస్యలపైన భూ సంస్కరణలు, ఇళ్ల స్థలాలు, పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై ఉద్యమాలు చేపట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా అంగీకారం తెలియజేసి తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ సీపీఐ అన్నారు. ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, ( సిపిఐ )100 వసంతాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నల్లగొండలో పట్టణంలోడిసెంబర్ 30న, మ 2 గంటలకు ప్రదర్శన, సా 3 గంటలకు ఎన్.జి.కాలేజి గ్రౌండ్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు మండల పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సీపీఐ సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు, సోమిడి శ్రీనయ్య, నూనె వెంకటేశ్వర్లు, ఎలిమినేటి హుస్సేన్,లచ్చయ్య, ఎం.ఐ.వై.యఫ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఎ.ఐ.యస్.ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్,గ్రామశాఖ కార్యదదర్శులు వంకేశ్వరం చక్రి,శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, రాములు, పురుషోత్తం, గోవర్ధన్, సాగర్, సలీమ్, బయ్యా శ్రీను, జంగిలి కొండల్ చంద్రయ్య,తిరుపతయ్య పాల్గొన్నారు.




నల్లగొండ
వార్త

## నేడు ఎమ్మెల్యే వీరేశం చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*కట్టంగూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



కట్టంగూరు మండల కేంద్రంలోని పి.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ శివరాం రెడ్డి

*కట్టంగూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కట్టంగూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం నల్లగొండ డిఎస్పి కె. శివరాంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను, కేసుల తీరును పరిశీలించారు. కట్టంగూర్ పోలీస్ స్టేషన్ హైవే పై ఉన్న నేపథ్యం పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ ఎస్.ఐ. యం. రవీందర్ కు పలు సలహాలు, సూచనలు అందజేశారు. డీఎస్పీ శివరాం రెడ్డి తనిఖీ సమయంలో శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి, కట్టంగూర్సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్,పోలీస్సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆలకుంట్ల రాములు అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ గ్రామ మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.నివాళులు అర్పించిన వారిలో యెల్లెందుల లింగస్వామి, రేగట్టె సతీష్, చిక్కుళ్ళ శివ, సూర అశోక్, అంతటి స్వామి, దండు జయరాం, ఆలకుంట్ల లింగస్వామి, ఇద్దయ్య, ఎల్లస్వామి, గండికోట ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



# కలెక్టరేట్ ముందు ఒంటి కాలిపై సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

*భువనగిరి రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ప్రధాన కార్యదర్శి తిరుపతి, కవిత లు అన్నారు. గత 17 రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను తమ న్యాయమైన కోరికల మేరకు రెగ్యులరేషన్ చేసి, తమ కుటుంబాలను ఆదుకోవాలని,క్యూన్యూస్ ఛానల్ లో న్యూస్ రీడర్ గా ఉన్న మల్లన్న పీఆర్టీయూఉపాధ్యాయ సంఘమే సమ్మె చేయిస్తుందని ఓ గుర్తుతెలియని వ్యక్తి చరవాణిలో పంపిన సమాచారాన్ని చదవటం విచారకరమన్నారు.శాంతియుతంగా అన్ని సంఘాల మద్దతుతో మా సమ్మె కొనసాగుతుండగా మాపై బురద చల్లేందుకే పార్టీ అధినాయకత్వాలు మల్లన్నచే ఇలాంటి వ్యాఖ్యలు చేయించారని ఆరోపించారు.మాకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు బయట నుంచి మద్దతు తెలుపుతున్నాయి తప్ప ఏ సంఘానికి వ్యతిరేకంగా మేము సమ్మె చేయడం లేదని స్పష్టం చేశారు.ఇప్పటికైనా బాధ్యతగల వ్యక్తులుగా ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయ సంఘాలుగా మండల విద్యాధికారులు తమపై అసత్య ఆరోపణలు చేయకుండా మాకు మద్దతు తెలిపి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా ప్రయత్నించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, కృష్ణ ,యాకయ్య ,చైతన్య ,కవిత, మోహన చారి తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు

*అడ్డగూడూరు, డిసెంబర్ 26 ప్రభాత వార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను గురువారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ ఉత్తరప్రదేశ్ లో పార్టీ ఆవిర్భవించిందన్నారు. గడిచిన 99 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. తెలంగాణలో రజాకారులకు వ్యతిరేకంగా, సాయుధ రైతాంగ పోరాటానికి సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో సీపీఐ పార్టీ పోరాట ఫలితంగా 600 ఎకరాల పెద్దరేగడి పేదలకు భూ పంపిణీ జరిగిందన్నారు. నల్లగొండలో జరిగే శతాబ్ది ఉత్సవ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, వివిధ గ్రామ శాఖ కార్యదర్శిలు బొనుగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చెడే నాగేష్, బెల్లి శ్రీకాంత్, ఎడ్ల వెంకటయ్య, చుక్క అంజయ్య, పాల్గొన్నారు.



## నిబద్ధత కలిగిన వ్యక్తి పొట్ల చెరువు రాములు

### సిపిఎం నాయకులు జల్లెల పెంటయ్య

*రామన్నపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

ప్రజల పక్షాన పోరాటమై నిలిచిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్త పొట్ల చెరువు రాములు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు పొట్ల చెరువు రాములు నాలుగోవ వర్ధంతి సందర్భంగా గురువారం స్మారక స్తూపానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ రాములు సిపిఎం కార్యకర్తగా అనుబంధ ప్రజా సంఘాలైన ప్రజానాట్యమండలి వృత్తి సంఘాల ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కడవరకు నిబద్ధతతో పనిచేశాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సాన గుండా వెంకటేశ్వర్లు మాజీ కార్యదర్శి ఎర్ర కాటమయ్య కుటుంబ సభ్యులు పొట్ల చెరువు రాధా గాయత్రి అంతటి నరసింహ సాగర్ల శేఖర్ గుణగంటి మల్లేశం చానకొండ రామచంద్రం దావనూరి ప్రశాంతం తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*వలిగొండ డిసెంబర్ 26 ప్రభాతవార్త:*


మండలంలోని అరూరు గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యగిరి గుట్ట వద్ద నివాసం ఉంటున్న ఎండి.జానీ మియా గుండెపోటుతో మృతి చెందగా గురువారం తుమ్మల నరసయ్య సేవాసమితి సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి సేవా సమితి సౌజన్యంతో సమకూర్చిన 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారి. నర్సిరెడ్డి, ఓబీసీ కిసాన్ సెల్ అధ్యక్షులు చిలకమర్రి. కనకాచారి, నాయకులు ఆవుల.స్వామి,కసరబోయిన. లింగయ్య,బండి. రవికుమార్, ఆవుల.సత్యనారాయణ, పూలపాక. చిన్నయ్య, పోలేపాక.చంద్రయ్య, పిట్టల. సుధాకర్,సుంకి.ఆనంద్, మీసాల. మత్స్యగిరి, పిట్టల. శివ, రవ్వ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28 నుండి31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్

*వలిగొండ డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

ఏపీజీవీబీ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారుతున్నందున ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు బ్యాంకు సేవలో అంతరాయం కలుగుతుందని గోకారం బ్రాంచ్ మేనేజర్ ఎ.అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ పే, ఫోన్ పే ఆన్లైన్ సేవలు



స్లైతంఅంతరాయం ఏర్పడుతుందని, ఈ నాలుగు రోజులు వినియోగదారులు సహకరించాలని కోరారు. తిరిగి జనవరి,1,2025 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా పూర్తి సేవలు అందుతాయని తెలిపారు.




## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ కక్షపూరిత రాజకీయం: జక్కి నగేష్

*బీబీనగర్ డిసెంబర్ 26, ప్రభాతవా ర్త*



ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్టు చేయడం కక్షపూరిత రాజకీయమేనని బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణ రాష్ట్రముగా చేస్తున్న రేవంత్ రెడ్డి ఏడాది కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న శ్రీనివాస్ పై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన లారి డ్రైవర్ గట్టు అశోక్ హాస్పిటల్ నుండి డిశ్చార్జి మీద ఇంటికి రావడంతో



సమాచారం తెలుసుకున్న బీసు.చందర్ గౌడ్ ,యాస.కవిత ఇంద్రా రెడ్డి బాధితుడిని పరామర్శించి కుటుంబ సభ్యులకు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరే బిక్షపతి, కోరే వెంకన్న ,నాతి రాజు, లోడి మధు,అబ్బ సాయిలు, పొన్నగని జహంగీర్ గౌడ్, సోలిపురం ఉపేందర్ రెడ్డి, ఎలిమినేటి ఎలేందర్ ,కొమ్మ రాజుల శీను, కొంగర పరశు రాములు, కదిరే నవీన్,ఉపేందర్,గట్టు శంకర్ ,నాతి మల్లికార్జున్ గౌడ్ ,ఎండి హైమద్, పంజాల రాజు, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి జిల్లా కన్వీనర్ గా జూపల్లి దీపి

*భువనగిరి రూరల్ డిసెంబరు 26 ప్రభాతవార్త:*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ గా జూపల్లి దీపిక ను నియమిస్తూ గురువారం రాష్ట్ర అధ్యక్షులు డా నక్క.జానారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ నాపై నమ్మకం తో జిల్లా కన్వీనర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు, రానున్న రోజులలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతు ఏబీవీపీని బలోపేతం చేస్తానన్నారు.



# సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలి

## -పట్టణ యువజ సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

సామాజిక కార్యక్రమాలతో ప్రజా సేవలో ముందుకు సాగాలని డాక్టర్ బి.అర్ అంబేద్కర్ పట్టణ యువజనసంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ అన్నారు.గురువారం విశ్రాంతి ఐఎఎస్ అఫీసర్ జెబి రాజు జన్మదినాన్ని పురస్కరించుకొనిమిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలోని గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు 50కిలోల సన్న బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వృద్దాశ్రమంలోని వృద్ధులందరూ అశ్రమంలోని తమ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, అందుకు తమ వంతు సహాయం



అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్రమం నిర్వాహకులు దేవిరెడ్డి మోహన్‌రెడ్డి, పరంగి రాము, దైద కిరణ్‌మాదిగ, దైద సైదులు,చిలుముల కొండల్, ఉబ్బపల్లి కాళీదాస్, గూడపూరి విజయ్, ఉబ్బపల్లి రాజ్‌కుమార్, ఉదయ్‌కుమార్, ప్రభాకర్,సైదాచారి, దైద నగేష్, కత్తుల అవినాస్, విష్ణు, శరత్‌కుమార్, పవన్, మణి, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ వేడుకలు..ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*



స్వాతి నక్షత్రం పురస్కరించుకొని దామరచర్ల మండలం వాడపల్లిలో శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వార్ల మాస కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామి వార్ల ఉత్సవ మూర్తులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) కళ్యాణ వేదిక వరకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సిపిఐ జెండా

*ప్రభాతవార్త వేములపల్లి:*

సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి జిల్లా యాదగిరి,మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 100 సంవత్సరాలుగా అండగా నిలిచిన సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఈ ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈనెల 30న జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ సభలకు మండల వ్యాప్తంగా అత్యధికంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వెన్నెల వెంకన్న కమలహాసన్ సతీష్, దళిత కుల పోరాట సమితి వలపట్ల వెంకన్న, మధిరాల వెంకట్ రెడ్డి జేల్లాల శ్రీనివాసరెడ్డి, కత్తుల బిక్షం, జిల్లా ధనమ్మ ,వెంకన్న ఎండి సయ్యద్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అల్లుగబెల్లి నర్సిరెడ్డి కి మాతృ వియోగం

### జోహార్లు అర్పించిన సీపీఎం నాయకులు

*మాడుగులపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండలంలోని చర్లగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయ (టీచర్ )ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన,సిపిఎం పార్టీ నాయకులు చర్లగూడెం గ్రామానికి చేరుకొని భాగ్యమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు డా.మల్లు గౌతమ్ రెడ్డి,పాదూరు శశిధర్ రెడ్డి,వినోద్ నాయక్ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్,పతాని శ్రీను,కుంచం మమత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్బాల్ క్రీడా పోటీలకు ఎంపిక

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*




జగిత్యాల పట్టణంలోని ఎన్టీఅర్ మినిస్టేడియంలో ఈనెల 8,9,10 తేదీల్లో సీనియర్ ఉమెన్ విభాగంలో నిర్వహించినరాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీలలో నల్లగొండ జిల్లా మహిళా జట్టు క్రీడాకారులు వెన్నెల, తేజశ్రీలు ప్రతిభకనబర్చి జాతీయస్థాయికిఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా 13,14, 15 తేదీల్లో మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సీనియర్ మెన్ విభాగంలోచిర్ర మల్లేష్‌యాదవ్, కొరుపోలు రవిలు ప్రతిభకనబర్చి తెలంగాణ బేస్‌బాల్ అసోసియేషన్ సెలక్షన్ కమిటి జాతీయస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో ఎంపికైన సీనియర్ స్త్రీ, పురుషుల జట్లు ఈనెల 26 నుండి పంజాబ్ రాష్ట్రంలోని సంగురు జిల్లాలో జరిగే 37వ సీనియర్ బేస్బాల్ చాంపియన్‌షిప్ 2024 క్రీడా పోటీల్లో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు, అందుకు సహకరించినఅసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్వేతకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుబ్బా నూతన పంచాయతీ ఏర్పాటుకు బ్రేక్

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కొరకు ప్రతిపాదించిన నూతన గ్రామపంచాయతీలలో త్రిపురారం దుబ్బ పంచాయతీ ఏర్పాటు ప్రక్రియ నిలిపివేయనున్నట్లు కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని కొన్ని మేజర్ గ్రామపంచాయతీలో నూతన పంచాయతీల ఏర్పాటుకు స్థానిక నాయకత్వం ప్రతిపాదనల మేరకు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సిఫారసు మేరకు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే గురువారం ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డిని కలిసి త్రిపురారం దుబ్బ నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు ప్రక్రియ ను నిలిపివేయాలని కోరగా అందుకు ఆయన సమ్మతించినట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్తి భారత్ రెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, అనుముల ఆనంద్ రెడ్డి తదితరులున్నారు.

## క్రిస్మస్ సందర్బంగా వృద్ధులకు,వితంతులకు చీరల పంపిణి

*మాడుగులపల్లి,డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మాడులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని గెత్సేమనే ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు దైవజనులు వేముల.రాముజెకర్యా,శిరీష ఎలిజబెత్, దంపతుల ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్బంగా వృద్ధు లకు,వితంతులకు చీరెల పంపిణిచేశారు.అనంతరం గెత్సేమనే ప్రార్థనమందిరం వ్యవస్థాపకులు వేముల.రాముజెకర్యా,శిరీషఎలిజబెత్ మాట్లాడుతూ యేసుక్రీసూ ఆశీస్సులుఅంద రుపొందుకోవాలని,సుఖసంతో షాలతోఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో దైవజనులు వేముల రాము జెకర్యా,శిరీష ఎలిజబెత్,కుమారులు వేముల ఇస్సాక్,వేముల జోసెఫ్,వేవ ఐల. బెంజిమెన్, తోపుచర్ల గెత్సేమనే ప్రార్థన మందిరం సంఘ సభ్యులు టీ.రాజు, కే.పరమేష్,కే.శ్రీను, బి.సైదులు,వి.నవీన్, జి.రాములు, సిఎచ్ ఎలీషా,సిఎచ్. రాజు, పి.రవికుమార్,యం.సుదర్శన్, జి.వసంత్, డా.ఎలీషా,బొప్పని అనూష,సైదులు, గుంజ సైదులు నిమ్మల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*




ప్రభుత్వ నిబంధనలు పాటించని నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్ అన్నారు. గురువారంకళాశాలను సందర్శించిన అనంతరం అయన మాట్లాడుతూ క్రిస్మస్ సెలవుల్లో కళాశాల నడుపుతున్నారని, ఇదేంటి అన్ని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులతో వాదనకు దిగడం పట్ల అగ్రహం వ్యక్తం చేసి తగు చర్యలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి సుమాన్, తరుణ్, బురాన్, ప్రేమ్, కార్తీక్,సైదులు, మనోహర్, పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండ సిపిఐ జెండా

### -బంటు వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*



పేద ప్రజలకు అండ సిపిఐ జెండా అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మిర్యాలగూడలో అయన మాట్లాడుతూ పార్టీ అవిర్భావ నాటి నుండి పేదల అభివృద్ది సంక్షేమం కోసంపోరాటాలు చేస్తుందన్నారు. సాయుధ పోరాటం చేసి 10లక్షల ఎకరాలు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, రైతుచట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈనెల 30న నల్లగొండలోని ఎన్జీకళాశాలలో నిర్వహిస్తున్న పార్టీ శత జయంతివేడులకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి సయ్యద్,మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న,మండల సమితి నాయకులు ఎస్కే సేమియం, ఎర్రబోతు పద్మ, లింగపల్లి వెంకన్న, ఎండి రహీం, శైలజ, కళావతి, సులోచన,జానీ, అక్బర్, మాజీద్, గోగుల యాదగిరి, వెంకటయ్య, రాములు, యూసుఫ్, ధోని పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

*తిరుమలగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి హాజరై మాట్లాడుతూ సిపిఐ పార్టీ చరిత్ర ఎంతో గొప్పదని నిరంత్నర ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు . ఈనెల 30న నల్గొండ జిల్లాలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగే భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, గ్రామ కార్యదర్శి కనుక అశోక్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, సుంచు సత్తయ్య, జంపాల శీను, ఎల్లంల కొమురెల్లి , తీపిరాల శ్రీకాంత్,ముత్యాల యాకన్న , కొమరయ్య, కుదురుపాక సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## పెద్ద గట్టు జాతర కు ఏర్పాట్లు చేస్తాం

### గుడి వద్ద శాశ్వత నిర్మాణాలు చేపడతాం

### త్వరలో గుట్ట చైర్మన్ నియామకం చేస్తాము

*ప్రభాతవార్త, నడిగూడె( సూర్యాపేట)*



తెలంగాణ లో రెండవ అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు ప్రభుత్వ పరంగా అన్నిరకాల ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. పెద్ద గట్టు ఆలయానికి చైర్మన్ ను త్వరలోనే నియమిస్తామని చెప్పారు. ఫిబ్రవరి నెల 16 వ తేది నుండి 20 వ వరకు జరిగే లింగమంతుల స్వామి జాతరకు పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పెద్దగుట్ట ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై పరిసరాలలో జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పి ఇప్పటికే జాతర జరిగే ఆలయాన్ని సందర్శించారని, పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా తాను గుట్ట అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ఇప్పటికే జాతరకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడినట్లు చెప్పారు. గతంలో బిఆర్ ఎస్ పాలనలో గుట్ట వద్ద జాతర సమయంలో నిధులు మంజూరు చేసి, హడావుడిగా కొన్ని పనులు చేసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ నిధులు స్వాహా చేశారని అన్నారు. గుట్టపైకి వాహనాలు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పారు. తాము గుట్ట వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తామని తెలిపారు. గుట్ట పైన భక్తులు రాత్రి పూట నిద్ర చేయడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని చెప్పారు. దేవాలయం పైన పూజారులు నివాసం వుండెలా రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం చేస్తామని, భక్తులకు మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫి వుల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, ఫరూక్, రమేష్ , ధర్మా నాయక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్ పాల్గొన్నారు.

## ఈనెల 28న జరిగే విలీన సభను విజయవంతం చేయాలి

*నూతనకల్.. డిసెంబర్ 26 ప్రభాతవార్త...*



ఈనెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు గురువారం మండల కేంద్రంలోని పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం సిద్ధాంతపరంగా విడిపోయిన రెండు పార్టీలు ఈ చీలిక అనివార్యమైనది భావించి తిరిగి విడిపోయిన ఎస్ వి నాయకత్వాన ఉన్నటువంటి క్యాడర్ మొత్తం కూడా న్యూ డెమోక్రసీలో విలీనం అవుతున్నట్లు తెలిపారు ఈ ఐక్యత భవిష్యత్ రాజకీయాలకు మరింతగా ఉపయోగపడుతుందని దేశంలో ఉన్నటువంటి అందర్నీ ఐక్యం చేయడం కోసం న్యూ డెమోక్రసీ పార్టీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాసిస్ట్ పాలన కొనసాగిస్తుందని దేశ సంపద మొత్తం కార్పొరేట్లకు కూడా పెడుతుందని అన్నారు అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల మణికుమార్ మున్న మహేష్ గణేష్ పిల్లి మహేష్ గణేష్ చంటి తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

*ప్రభాతవార్త, నడిగూడె( సూర్యాపేట)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సరెండర్ బిల్స్ మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్ రుణాలు,పార్ట్ ఫైనల్స్, పెన్షనర్ల రిటైర్మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని 2023 జూలై నుండి అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 28 నుండి 30 వరకు నల్లగొండలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యా




సదస్సుకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం, బి రమేష్, సిహెచ్ రమేష్,డి.లాలు,కే పాండురంగ చారి,ఎం రవీందర్,ఎన్ సాంబయ్య, డి శ్రీనివాస చారి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


*నూతనకల్.. డిసెంబర్ 26 ప్రభాతవార్త..*

కొత్త లైన్ల నిర్మాణంలో భాగంగా నేడు నూతనకల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న చిల్పకుంట్ల . వెంకేపల్లి ప్రాంతాలతో పాటు సబ్ స్టేషన్ పరి ధిలో త్రీఫేస్ సప్లై లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ప్రణయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

## పశువుల కొట్టం దగ్ధం , 50వేల ఆస్తి నష్టం

*.. తుంగతుర్తి డిసెంబర్ 26 ప్రభాతవార్త*

గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేసిన సంఘటన మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వర్ధిల్లి మంగయ్య గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో పశువుల కొట్టం ఉంది. ఇటీవల అక్కడనే ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు దీంతో ఇంటికి అవసరమైన దర్వాజాలు. కిటికీలు తలుపులు పశువుల కొట్టంలో భద్రపరిచాడు. గుర్తుతెలియని వ్యక్తులు పశువుల కొట్టాన్ని దగ్ధం చేయగా అందులో ఉన్న ఇంటి నిర్మాణం కోసం భద్రపరిచిన తలుపులు దర్వాజాలు కిటికీలు తోపాటు ఎడ్ల బండి పూర్తిగా దగ్ధమైంది ఈ మేరకు తనకు 50 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపాడు బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు



## వారంలో ఒకరోజైనా దేవాలయ దర్శనం చేసుకోవాలి

*రాజాపేట, నవంబర్ ప్రభాతవార్త*

వారంలో ఒకరోజు తప్పకుండా దేవాలయ దర్శనం చేసుకోవాలని, నిత్యం గంటపాటు భగవన్నామ స్మరణ చేయాలని మర్కుకు ఆశ్రమ నిర్వాప ాకులు, అర్చక స్వాములు అదరాసుపల్లి శ్రీధర శర్మ తెలిపారు. గురువారం ఆయన ఏకాదశి పర్వదినం సందర్భ ంగా మాట్లాడారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మంది రంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అను గ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్త న జరిగింది . దేవత మూర్తులకు పూల మాలల అలంకరణ, ప్రసాద దాతలు సంధిల రామచంద్ర గౌడ్ వారి కుటుంబ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, వాణి, సంజవి, భాగ్యరామ్ కుటుంబ సభ్యులు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్ గౌడ్, వేముల బాబురావు, నాళ్ల శేఖర్, నంగునూరు రాజు ఉప్పల రమేష్, ఈశ్వర్, సంగం మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మర్కుక్ ఆశ్రమం వారు ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. భక్తులకు అందజేశారు.

## తిరుమలగిరిలో వంగవీటి రంగ వర్ధంతి.

*తిరుమలగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలో కాపు నాయకుడుల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ 36వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిట్టపడానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్ తుంగతుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పసునూరి శ్రీనివాసులు , సంఘము సలహదారులు ఆలేటి శంకర్ , సారంగుల నరసయ్య ,పనిగిరి మాజీ సర్పంచ్ నాగు వెంకన్న మున్నూరు కాపు నాయకులు కొమ్ము రాములు ,చెల్కపల్లి శ్రీరాములు ,ఎడ్ల రాజేశ్వర్, కొమ్ము భాస్కర్,కటుకురి ఉపేందర్, తోట అశోక్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోం

ఆలేరు డిసెంబర్ 26 ప్రభాతవార్త

కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోమని ఆలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మోట కొండూరు మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య ఫోటో లేకుండా సభలో ఫ్లెక్సీ పెట్టి కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీలో కొందరు స్వార్ధ రాజకీయాల కోసం పార్టీ పేరును బదనాం చేస్తున్నారని పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేస్తే వారిని సహించేది లేదని అన్నారు ప్రోటోకాల్ పాటించని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు బీసీ బిడ్డ బడుగు బలహీన వర్గాల నేత ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి



మొట్టమొదటిసారి భారీ మెజారిటీతో గెలిచాడు అసెంబ్లీలో అడుగుపెట్టగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్పుగా నియమించింది అని అన్నారు ఇలాంటిది కొందరు నాయకులు ఓర్వలేకనే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తూ ఇలా పనికిమాలిన చర్యలు చేపడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు అందుకే అఖిల్, ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, మోటకొండూరు ఉపాధ్యక్షులు జూకంటి మధు, ఉమేష్, రాహుల్, సతీష్, నర్సింగ్ రావు, కిరణ్, కర్రె అజయ్, రమేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సిపిఐ పార్టీ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 26



మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26 స్థాపించి నేటికి వందేళ్ల అయిందని అన్నారు భారత స్వతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘంగా పోరాటాలు నడిపిన సిపిఐ ఆనాటి బ్రిటిష్ సామ్యవాదానికి వ్యతిరేకంగా వారి లక్ష్యాలను వలసవాదులుగా పారదోలాల అనుకున్న భారతదేశంలోని వర్గ పీడిత నిర్మాణానికి కార్మిక వర్గాన్ని నిర్మాణవడానికి సంస్థానం విలీనంలో ప్రధాన పాత్ర సిపిఐ ఆనాటి నైజాం వ్యతిరేక వెటిచాకిరివిముక్తి పై దోపిడి లక్షలాది ఎకరాలను భూములను కేంద్రీకరించి ప్రజలకు ఇప్పిచ్చినట్లు తెలిపారు అనంతరం సిపిఐ సీనియర్ నాయకులను దండ వేసి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, అన్నబోయిన వెంకటేష్,మూసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, పశువుల నరసింహ, పల్లె వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, కొల్లూరు మల్లేశం, సొప్పరి భాగ్యమ్మ, బోలగాని అశోక్, జీవిలికపల్లి గణేష్, బీరకాయల మధు, జివిలికపల్లి పాండు, రేగు పాండు, మెట్టు యాదయ్య పిట్టల కర్ణాకర్, సొప్పరి సోమలు, రాపాక ఉమా, సుదగాని వెంకన్న ,శనిగరం భాగ్యమ్మ, పైళ్ల రాంరెడ్డి, ముస్కో మల్లారెడ్డి, సూర్యనారాయణ, బీస రాజయ్య, ఏఐటిసి మార్బుల్ సంఘం నాయకులు బోళ్ళ వెంకటేశు, వంగ అశోకు, పులగం నవీన్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సిపిఐ శతాజయంతి ఉత్సవాలు

రాజాపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త.



రాజపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజపేట పట్టణం లో రైతులు కార్మికులు బడుగు బలహీన వర్గాలు కలిసి ఎర్రజెండాను ఎగురవేశారు. 1925 నుండి ఇప్పటివరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలను వివరిస్తూ రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య రాజపేట మండల పార్టీ కార్యదర్శి సిగుళ్ల లింగం మాట్లాడినారు. 30వ తేదీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగే బహిరంగ సభకు రాజపేట మండలం నుండి గ్రామ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్మికులు రైతులు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని రాజపేట మండల ప్రాంతంలో గల సమస్యలను బహిరంగ సభలో నాయకత్వానికి తెలియపరుస్తూ ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సిద్దులు, అమాలి కార్మికులు పాల్గొన్నారు.

## శాలివాహనులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలిఎమ్మెల్సీ కవితను కోరిన శాలివాహనులు

మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 26

శాలివాహనులకు ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో అవకాశం కల్పించాలని చట్ట సభలో చర్చించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా శాలివాసన యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్ కలిసి కోరారు.తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడుతున్న కుమ్మరి శాలివాహన వృత్తిని గ్రామాలలో గ్రామ దేవతల పూజారులు, కుమ్మరి శాలివాహనులకు ఉపాధి లేకుండా పోతుందని , బోనాల జాతరలో మట్టికుండలలోవండిన నైవేద్యాన్నిఅమ్మవారికి పెట్టాలని శాసనమండలిలో



మాట్లాడాలని కోరారు. అనంతరం యాదాద్రి లక్ష్మీ నరసింహ్మా స్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దూగుట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## రాజపేట మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో తీగ లాగితే డొంక కదలనుందా

లబ్ధిదారుల సంఖ్య, పోషకాహార పంపిణీ, రిజిస్టర్ల నమోదుపై అనుమానం

రాజాపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని 42 అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న పోషకాహార పదార్థాలు పక్కదారి పడుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రం బాలామృతం పక్కదారి పట్టిన విషయం ఎస్ఓటి పోలీసుల ద్వారా జిల్లా కలెక్టర్ నిర్ధారణ చేసుకొని టీచర్ ను సస్పెండ్ చేయగా మిగతా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వాణ ఇలాగే ఉండొచ్చునని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పుట్టగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిడిపిఓ స్వరాజ్యం తనిఖీ చేయగా నిర్వహణ లోపాలు ఉన్నాయని గుర్తించి నివేదికను కలెక్టర్ కు అందజేశారు. ఇదే తరహాలలో బొందుగుల, రాజపేట 2 సెక్టార్ల లోని 42 అంగన్వాడి కేంద్రాలు త్వరలోనే తనిఖీలు చేసి తప్పులున్నవోట్ల చర్యలు తీసుకోనున్నట్లు సిడిపిఓ చెప్పారు. రాజపేట మండలానికి ఇద్దరు సూపర్వైజర్లు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపం వల్ల వారి సహకారంతో పొరపాట్లు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. చిన్నపిల్లలకు, విద్యార్థులకు, గర్భిణీలకు, బాలింతలకు అందజేసే పోషకాహారం తప్పుడు లెక్కలతో దుర్వినియోగం అవుతున్నట్లు పుట్టగూడెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన విషయంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాల పక్కదారి విషయంపై సూపర్వైజర్లపై కూడా కొందరు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు విద్యార్థులు గర్భిణీలు బాలింతల సంఖ్య పంపిణీ రిజిస్టర్ల నమోదు విషయాలు నిర్లక్ష్యంగా కొనసాగుతున్నట్లు తెలిసింది.

## టి. పి. టి. ఎఫ్. ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల ధర్నా

పాల్గొన్న రాజపేట మండల టి. పి. టి.ఎఫ్. సంఘ బాధ్యులు

రాజాపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు గురువారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద చేపట్టిన నిరసన ధర్నాలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట టిపిటిఎఫ్ సంఘం బాధ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ ఖాసిం, పాశం యాదగిరి తదితరులు పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి టి పి టి ఎఫ్ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి వీరభద్రం, రాష్ట్ర కౌన్సిలర్ మసుగు వెంకట్ రెడ్డి, నాయకులు బొక్క వెంకట్ రెడ్డి, వెంకటాచారి, యాదాద్రి జిల్లా ఎస్.ఎస్. ఎ కన్వీనర్ పాండరీ, సంధ్యారాణి, కెజీబీవీ టీచర్ శిరీష తదితరులు ఉన్నారు.



## భక్తి శ్రద్ధలతో సహస్రనామ ఫలపుష్పార్చన

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం బహుళ ఏకాదశి ని పురస్కరించుకుని ఉత్సవ మూర్తులకు సహస్రనామ ఫల పుష్పార్చన, విశేష పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల మొక్కులు, పూజలతో ఆలయంలో ఆధ్యాత్మికత నెలకొంది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేకువ జామున సుప్రభాత సేవ తో ఆరంభించి ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం తదితర నిత్య పూజలు గావించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు ఆల్వార్లకు, మంగళాశాసనములు ,ఆండాళ్అమ్మవారికి పదకొండవ పాశురం విన్నవించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆరగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ జరిపారు . ఈ కార్యక్రమంలో అమరబోయిన వేణుగోపాలరావు, ఉమా, అంకతి నాగేందర్ ,శివ జ్యోతి ,అంకతి మధుసూదన్ రావు , కరుణ కుమారి ,యరగాని గోపాలం. యరగాని పూర్ణ, యరగాని నరసింహారావు, రాగం లింగయ్య. వెంకటేశ్వర్లు, వీరస్వామి. సైదులు. ముడుంబై లక్ష్మీ, అనసూర్యమ్మ, ఉషారాణి. అరుణమ్మ, నక్కుబాయమ్మ, లక్ష్మి, నాగమణి, పుష్ప, పల్లవి, ఆలయ పాలకవర్గం, ఆలయ సిబ్బంది, కుటుంబ సమేతంగా భక్తులు పాల్గొన్నారు.

## ఆలేరు అభివృద్ధి ఎమ్మెల్యే ధ్యేయం

తుర్కపల్లి ,డిసెంబర్ 26 ప్రభాతవార్త



ఆలేరు అభివృద్ధియే ఎమ్మెల్యే ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు .గురువారం దత్తాయపల్లి గ్రామం నుండి ఇబ్రహీంపూర్ గ్రామం వరకు ప్రారంభమైన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాల కాలంలో కానీ పనులన్నీ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఒక సంవత్సరం కాలంలోనే ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య నాయకులు ధ్యానబోయిన బొందయ్య, గుగులోతు ధూప్ సింగ్, ధ్యాన బోయిన కరుణాకర్, ధ్యాన బోయిన నరేష్, ధ్యానబోయిన రమేష్, కానుగు శ్రీనివాస్ గౌడ్, వినకొండ రాజు పాల్గొన్నారు

# సమ సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

**అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి**

**అమరుల ఆశయ సాధనకి నడుం కట్టాలి**

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

దోపిడీ లేని సమ సమాజ స్థాపనే సిపిఐ పార్టీ లక్ష్యం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ లు అన్నారు. గురువారం సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన పార్టీ ఆవిర్భావ దినోత్స వ కేకును కట్ చేసి స్వీట్లు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరిగిపోతుందన్నారు. వందేళ్ళ భారతదేశ చరిత్రలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిందని పేర్కొన్నారు. తెలంగా ణ ఉద్యమంలో ఏ పార్టీకి లేని ఉద్యమ చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. నాడు తెలంగాణ లో సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో నాయకులు కార్యక ర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువ లను కాపాడేందుకు కృషి చేస్తు న్నామని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించా లని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి



వచ్చాక దేశంలో మత హింస పెరిగింద న్నారు.. మోడీ ప్రభుత్వం దేశంలోని మేధావులను అణిచివేస్తుందని ఆవేదన చెందారు. మహిళ హక్కులను కాపాడు కోవాల న్నారు. పార్లమెంటు లో ప్రజాస్వామ్యా న్ని ఖూనీ చే స్తున్నారని ఆరోపిం చారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతు న్నారని విమర్శిం చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిసెంబర్ 30న జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు జాతీయ నాయకత్వం పెద్ద ఎత్తున తరలివస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సిపిఐ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య లౌకిక శక్తులతో కలసి పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు, సుందరి పద్మ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, సత్యవతి, గినిరెడ్డి వెంకటరెడ్డి, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి నరసయ్య, గుండా రమేష్, వెంకయ్య, జక్కుల రమణ, జెట్టి ప్రసాదు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు

*నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త..*



ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. ఆయన గురువారం నేరేడుచర్లలో అరుణ పతాకాన్ని ఎగురవేసిసిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతు సిపిఐ సుదీర్ఘమైన పోరాటాలతో భారత స్వాతంత్రం తరువాత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పని చేసిందని హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలు కొట్టి భారత యూనియన్ లో విలీనం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిందని భూ సంస్కరణలను ఎజెండాలోకి తెచ్చి భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం పోరాడి సాధించిందని ఆయన గుర్తు చేశారు, సిపిఐ కార్యకర్తలు గర్వకారణ మైన గత చరిత్రను గమనంలో ఉంచుకుని ప్రజా సమస్యల పై ఉద్యమాలు నిర్వహించాలన్నారు ఈకార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మిఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడుకొమర్రాజు వెంకట్, కత్తి వెంకటరెడ్డి గైగుళ్ళ శ్రీరాములు, వినయ్, పైకే భరత్ పానుగంటి మహేష్, బెజవాడ ధనమూర్తి, కల్లూరు సైదాచారి, ఉల్లెందుల దుర్గయ్య పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా లక్ష తులసి పూజ

**కన్నుల పండువగా తులసి మాలలతో దేవతామూర్తుల అలంకరణ**

**ఆధ్యాత్మికతతో నిండిపోయిన శ్రీ కోదండ రామాలయం**

*నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగాగురువారం అంగరంగ వైభవంగా లక్ష తులసి పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఎనిమిది మంది రుత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో వీనుల విందుగా శ్రీరామ సహస్రనామావళి పటించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీ గోదా రంగనాయకుల విగ్రహాల వద్ద తులసి దళాలతో అర్చన చేశారు.మహిళా భక్తులు భక్తులు సహస్రనామావళి లో భాగస్వాములై రుత్వికులతోపాటు పటించారు. సహస్రనామావళి మధ్యలో హారతుల సమయంలో జైశ్రీరామ్ జై శ్రీమన్నారాయణ నినాదాలతో ఆలయం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. తులసి దళాలతో దేవతామూర్తులు అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. మొదట వేకువ జామున వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర పుష్పాలంకరణ పూజలు చేసి తిరుప్పావై పారాయణం చేశారు, శ్రీ లక్ష తులసి పూజ లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్. పులిజాల వెంకటరమణారావు, మురారిశెట్టి రమేష్, గోళ్ళ సుధాకర్, చిత్తనూరి సత్యనారాయణ, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, మా శెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు , బాలేనసైదులుకందిబండశ్రీనివాసరావు, రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి, సింగిరి కొండ లచ్చయ్య, కుంకు మోహన్ రావు, సైదాచారి పోతుగంటి రవి, పి దుర్గాప్రసాద్, వల్లూరు శ్రీనివాసరావు, వంకాయల శ్రీనివాసరావు, ఈగ శ్రీనివాసరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు

# సమసమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

## పోకల వెంకటేశ్వర్లు

*గరిడేపల్లి,డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

దోపిడీ, అణిచివేత,ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం నిర్మించడమే సిపిఐ లక్ష్యమని ఆ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలం లోని పలు గ్రామాలలో గురువారం సిపిఐ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారం కోసం, ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకత్వం రావాలన్నారు. అధికారం లేకున్నా సిపిఐ పార్టీ వంద వసంతాలను పూర్తి చేసుకోవటం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నేడు వందవ సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 30న నల్గొండ ఎన్ జి కళాశాల మైదానం లో జరిగే వంద సంవత్సరాల కమ్యూనిస్టు సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ గోవిందు, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, దైద ఏసుపాదం, మాతంగి ప్రకాశం, మెండే లింగరాజు,ఈదా సైదులు, పీరయ్య, నందిపాటి కస య్య, ముండ్ల కోట య్య,వెంకన్న,ఆకుల శ్రీను, చింతల వీర బాబు, కొత్త అంజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు







# కమ్యూనిస్టు చరిత్రను ప్రచారం చేయాలి

*గరిడేపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



100 సంవత్సరాల కమ్యూనిస్టు చరిత్రను నేటి తరాలకు అందించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు అన్నారు. గరిడేపల్లిలో గుర ువారం ఆయన విలేకరులతో మాట ్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఎర్రజెండాను ఎగరవేసి వందేళ్ళ వసంతాలను నిర్వహించాలని ఆయన కోరారు. దేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పడిన పార్టీ నేడు 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి కార్యకర్త భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. సిపిఐ పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు శ్రామికులను సమీకరించి సంఘాలను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పోరాడిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. కార్మికులకు , శ్రామికులకు ఎనిమిది గంటల పని దినం కోసం, న్యాయబద్ధమైన వేతనాల కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాడిందన్నారు. విద్యార్థి యువజన సంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలను చేపట్టి పేదలకు లక్షల ఎకరాల భూములను సిపిఐ పార్టీ పంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి రాకపోయినప్పటికీ నేటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట మార్గాన్ని ఎంచుకుని ఉద్యమాల బాట పట్టి ప్రజలకు అండగా సిపిఐ పార్టీ నిలుస్తుందని ఆయన తెలిపారు. నిరంతరం పేదల పక్షాన నిలబడుతూ వారి కోసమే పనిచేస్తున్న సిపిఐ పార్టీ ఘన చరిత్రను ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.

# రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలి

*హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 26 , ప్రభాతవార్త :*



తెలంగాణా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన 12 వేల రూపాయల పథకానికి వ్యవసాయ కూలి పనులతో బ్రతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కూలీల సమస్యల పై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. 100 రోజుల ఉపాధి పని చేసిన జాబు కార్డుదారులను మాత్రమే వ్యవసాయ కూలీల భరోసా పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు తీసుకున్న నిర్ణయంతో వ్యవసాయ కూలీలు రైతు సంఘా ల్లో ఆందోళన నెలకొందన్నారు . ఆ ఆలోచన ను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలు, అఖిలపక్షం నాయకులతో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించాలని కోరారు . ఆధార్, బ్యాంకు అకౌంట్ లింక్ లాంటి పలు సాంకేతిక కారణాలతో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేయలేకపోయారని చెప్పారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తేనె లింగమ్మ , కనుకుట్ల రాంబాయి,చలికంటి మంగమ్మ ,కనుకుట్ల అరుణ, దూబ రమణ, తేనె పద్మ ,మైల బోయిన నాగమ్మ, కందుల నాగమణి, తేనె రాధ, తేనె లక్ష్మి ,చెలికంటి బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలి



చౌటుప్పల్, డిసెంబర్, 26 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సామిడి లింగారెడ్డి, కొంతం ప్రభాకర్‌రెడ్డి, బోనకుర్తి హరికిష్ణలు లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సమక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీహరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, కొంతం బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి, శంకర్, విజయ్‌చారి, స్వామి తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ సమావేశానికి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త




హైద్రాబాద్‌లో అల్వాల్ వద్ద ఉన్న లోతుకుంటలోని శుభశ్రీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్‌పి, అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి చౌటుప్పల్‌కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు తెరళి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఎర్ర శంకర్, చీమకంట్ల శ్రీనివాస్, బొమ్మ భిక్షం తదితరులున్నారు.

## వంద ఏళ్లనుంచి పేద ప్రజలకు అండ గా ఎర్రజెండా

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:




పేద ప్రజల కు ఎల్లప్పుడూ అండ గా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ నిత్యం పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు . భారత కమ్యూనిస్టు పార్టీ 100 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని అమరవరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కర్నాటి శివారెడ్డి తో కలిసి పార్టీ జెండా ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నేటికి వంద సంవత్సరాల పూర్తిచేసుకుందని చెప్పారు . సిపిఐ ఆవిర్భావం నుండి పేద ప్రజలు, కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల పక్షాన అనేక ఉద్యమాలను చేపట్టిందన్నారు . నూరు సంవత్సరాల క్రితం ఏ ఆశయాల కోసం అయితే ఆవిర్భవించిందో నేటికీ అదే ఆశయం కోసం పోరా డుతు ందని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందు లవెంకటేశ్వర్లు, పడిగపాటి సైదిరెడ్డి గుంజ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి నాయకులు

బూర్గం పహాడ్ ,డిసెంబర్ 26 , ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి , ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైభవంగా క్రిస్మస్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు

మేళ్లచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులోని అన్ని చర్చిల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో గల అనేక చర్చిలలో గురువారం క్రిస్మస్ వేడుకలు, ప్రత్యేక ప్రార్థనలు, సంబ రాలు, ఏసు ఊరేగింపు కార్యక్రమాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ముగింపు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అన్ని చర్చిల పా స్టర్లు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలి

హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 26 , ప్రభాతవార్త :



తెలంగాణా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన 12 వేల రూపాయల పథకానికి వ్యవసాయ కూలి పనులతో బ్రతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కూలీల సమస్యల పై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించెందుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. 100 రోజుల ఉపాధి పని చేసిన జాబు కార్డుదారులను మాత్రమే వ్యవసాయ కూలీల భరోసా పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు తీసుకున్న నిర్ణయంతో వ్యవసాయ కూలీలు రైతు సంఘా ల్లో ఆందోళన నెలకొందన్నారు . ఆ ఆలోచన ను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలు, అఖిలపక్షం నాయకులతో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించాలని కోరారు . ఆధార్, బ్యాంకు అకౌంట్ లింక్ లాంటి పలు సాంకేతిక కారణాలతో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేయలేకపోయారని చెప్పారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తేనె లింగమ్మ , కనుకుట్ల రాంబాయి,చలికంటి మంగమ్మ ,కనుకుట్ల అరుణ, దూబ రమణ, తేనె పద్మ ,మైల బోయిన నాగమ్మ, కందుల నాగమణి, తేనె రాధ, తేనె లక్ష్మి ,చెలికంటి బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి కనిపించడం లేదని ఫిర్యాదు

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తన కూతురు కర్నే స్పందన ( 22 ) కనిపించడం లేదని తల్లి కర్నే నాగమణి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కర్నే స్పందన పీజీ చదివి ఇంటి వద్ద ఖాళీగా ఉంటుందని తెలిపారు. ఈనెల 24న కూలి పనుల నిమిత్తం తల్లిదండ్రులు వెళ్లి సాయంత్రం తిరిగి రాగా స్పందన ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకడంతోపాటు బంధువులను వాకబు ఆచూకీ తెలియలేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో తల్లి కర్నె నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఎస్సై సెల్ నెంబర్ 8712686051 కు కాల్ చేసి తెలపాలని అన్నారు.




## ప్రాచీన ఉమామహేశ్వర శివాలయం అధ్యక్షునిగా పాలకుర్ల సతీష్‌గౌడ్

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం పట్టణంలోని ప్రాచీన ఉమామహేశ్వర స్వామి శివాలయం నూతన అధ్యక్షునిగా పాలకుర్ల సతీష్‌గౌడ్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ప్రధాన కార్యదర్శిగా సూరపల్లి జవహార్, సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన కృష్ణకుమార్ యాదవ్, బాకారం గణేష్ సాగర్, సూర చిన్న రాజయ్య, కోశాధికారిగా దూసరి శ్రీను, ప్రచార కార్యదర్శిగా గొల్లూరు శ్రీశైలంలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో దేవాలయ మాజీ ధ్యక్షులు పల్లె గోపాల్‌రెడ్డి, పాలకుర్ల గిరిగౌడ్, పల్లె సీతారాంరెడ్డి, వీరమల్ల కేశవులుగుప్తా, పాలకుర్ల యాదయ్య(సూర్య) సాదు వెంకన్న, గూడూరు ఇంద్రసేనారెడ్డి, ఇడుకుళ్ల సురక్షితం, దాచేపల్లి ఉమాశంకర్, సుర్కంటి జనార్దన్‌రెడ్డి తదితరులున్నారు.

## పాతి అమలు నిలిపివేయాలంటూ కలెక్టర్ కు వినతి

రాజాపేట, డిసెంబర్ 26 ప్రభావతవార్త

రాజపేట రెవెన్యూ పరిధిలోని 243, 244 సర్వే నెంబర్ లోని 7 ఎకరాల 10 గుంటల భూమి పౌతి అమలు నిలిపివేయాలని కోరుతూ మంచాల రజిత జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గురువారం ఆమె విలేకరులకు వివరాలు చెప్పారు. తన మామ మంచాల దుర్వాసులు గత నెల 11వ తేదీన మరణించగా అయన పేరున ఉన్న 7 ఏకరాల 10 గుంటల వ్యవసాయ భూమి అత్త పౌతి విరాసత్ అమలు నిలిపివేయాలని కోరారు. దుర్వాసులుకు ఇద్దరు కుమారులు రాము, గోపికృష్ణ లు ఉన్నారని తన భర్త రాము చనిపోగా తనకు తెలియకుండా పౌతి విరాసత్ రిజిస్ట్రేషన్ అమలు చేసుకుంటున్నారని దీంతో తనకు అన్యాయం జరిగే అవకాశం ఉందని రాము భార్య తెలిపింది. రాజపేట తహసిల్దార్ కు పౌతి విరాసత్ మార్పిడి అమలు చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో మృతుడు రాము భార్య రజిత కోరారు. ఈనెల 24వ తేదీన కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినట్లు రజిత చెప్పారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు గురువారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నిత్య అన్నదానానికి పోలగాని దంపతులు 10 వేలు వితరణ

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి సాయిబాబా ఆలయంలోఅయ్యప్ప మకర జ్యోతి మాలదారులకు నిత్య అన్నదానంలో భాగంగా పోల గాని శ్రీనివాస్ మంగతాయి దంపతులు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానానికి పదివేల రూపాయలు అందజేశారు. స్వాములకు వంతు సహాయంగా అందజేస్తున్నామని దాతలు తెలిపారు

## జిట్ట బాలకృష్ణ రెడ్డి జయంతి వేడుకలు

*వలిగొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త :*

దివంగత నేత మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్ట బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం మండలంలోని టేకుల సోమవారం



గ్రామంలో మల్లేషన్న యువసేన ఆధ్వర్యంలో జిట్ట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, స్థానిక సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు,బ్రెడ్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో చేకూరి వంశీరాజ్, ఎల్ల స్వామి, రేఖల సుధీర్, శంకర్ అజయ్,వెంకటేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, గణేష్, ఉదయ్, బన్నీ, భాను,ప్రశాంత్,చరణ్, నారగోని రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

*అడ్డగూడూరు, డిసెంబర్ 26 (ప్రభాతవార్త:*

అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అడ్డగూడూరులో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన బీరవెల్లి నర్సయ్య (51) కిరాణా షాప్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల అప్పులు అధికం కావడంతో మనస్థాపం చెంది ఈనెల 22న గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు సూర్యాపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అండర్ పాస్ నిర్మాణం మంజూరు పై హర్షం

### ఎమ్మెల్యే, ఎంపీ ఫోటోలకు పాలాభిషేకం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త :*

పట్టణంలో పరిధిలోని బైపాస్ రోడ్డులోగల సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్ పాస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో



శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగేళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, డి రాములు, నక్కల ఆదినారాయణ, తాడూరి నరసింహ , బొంతల నర్సింగ్, వెలుగొండ కిషోర్, రాసాల సాయి, కారుపాటి రాజు, పసుపులేటి సంతోష్, కూర శ్రీనివాస్, కొత్త శేఖర్, ఎండి యాకూబ్, బర్రె నరేష్, భువనగిరి వెంకటరమణ, పిట్టల బాలరాజు, ఎండి లైక్, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వాతి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు డిసెంబర్ 26 (ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, హారతులు, అభిషేకములు, శ్రీదత్తాత్రేయ స్వామివారికి సహస్ర నామ స్తోత్ర పారాయణములు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ భవనాన్ని ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం సైదాపురం అంజనాపురి కాలనీలో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని, గోదామును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండల పీఏసీఎస్ ఛైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి ముందుగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపీ చామలకు ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 120 చెరువులను నింపినామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు రూ.54 వేల కోట్ల లబ్ది జరిగిందని, సంక్రాంతి నుండి రైతు భరోసా వస్తుందన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పథకం పునరుద్ధరణ చేయడం జరిగింది అన్నారు. 15 రోజుల్లో రూ.21 వేల కోట్లతో రుణమాఫీ,వానకాలం సీజన్లో 8.84 లక్షల మంది రైతులు నుంచి రూ.10.903 కోట్ల ధాన్యం కొనుగోలు చేసామన్నారు. సన్న వడ్లు 18, 78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రూ.939 కోట్ల బోనస్ అందించిన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## త్యాగాల చరిత్ర సిపిఐది

### ...చండూరులో ఘనంగా సిపిఐ 100 వసంతాల వేడుకలు

*చండూరు,డిసెంబర్26,(ప్రభాతవార్త:*

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన త్యాగాల చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు.డిసెంబర్ 26 సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చండూరు మండలంలో గుండ్రపల్లి ఎక్స్ రోడ్డు వద్ద పార్టీ అరుణపతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి నలపరాజు



సతీష్‌కుమార్‌తో కలిసి రామలింగయ్య ఎగురవేశారు.అనంతరం చౌరస్తాలో కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,రాజ్యాంగ పరిరక్షణ,లౌకికత్వం, సమానత్వం కోసం అసమాన త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తు చేశారు.1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పడిన సిపిఐ వంద వసంతాల సందర్భంగా ఈ నెల 30వ తేదీన నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి వేలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐదని అన్నారు.నిరుపేదలకు ఇల్లు,రేషన్ కార్డులు,ఫించన్లు దక్కేవరకు పేదల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్యయ,కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు,బరిగెల వెంకటేష్,దోటి వెంకన్న,బండమీది వెంకటేశం,సిహెచ్ ఉషయ్య,గంట రమేష్,ఇరిగి సంజీవ,గడ్డం నవీన్,చీకటిమూడి యాదయ్య,బాలరాజు, పరమేష్, నాగరాజు,శివర్ల లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చింతపల్లి,డిసెంబర్26,(ప్రభాతవార్త:*

హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని వింజమూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం,తాటికోలు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి రాములు(39) రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు.గురువారం మధ్యాహ్న సమయంలో స్వగ్రామమైన గొల్లపల్లికి మోటార్‌సైకిల్‌పై వస్తుండగా,మార్గమధ్యలో వింజమూరు సమీపంలో రోడ్డుపై ఆగిఉన్న కారును మోటార్‌సైకిల్ వాహనం వెనుకనుండి ఢీకొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడు రాములు బావమర్ది వెలిజర్ల ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుండ్రపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం

### ...హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

*చండూరు రూరల్,డిసెంబర్26,(ప్రభాతవార్త:*

మునుగోడు ఎమ్మెల్యే ఆదేశానుసారం చండూరు మండలంలో గల గుండ్రపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సు రావడంతో గురువారం గ్రామపార్టీ




నాయకులు,గ్రామస్తులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. బస్సు తమ గ్రామానికి రావడంతో సంతోషకరమైన విషయమని ప్రజలు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోగుండ్లపల్లి మాజీ సర్పంచ్‌లు భూతరాజు,ఆంజనేయులు, తీగల సుభాష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కురుపాటి గణేష్,కాసాల పాండు రంగారెడ్డి,భూతరాజు యాదయ్య,కురుపాటి శ్రీను,ఎలువర్తి శీను,కట్కూరి రంగారెడ్డి,వందనపు నరేందర్,తిరుమణి శ్రీనివాస్,తీగల చంద్రశేఖర్,ఎలవర్తి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు

*చింతపల్లి,డిసెంబర్26,(ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఘనంగా నిర్వహించు కున్నారు.మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామగ్రామాన పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలలనుండి కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,ఉజ్జిని అంజల్‌రావు,శేఖరాచారి,లక్ష్మయ్య,శంషొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి దేవస్థానంలో నిబంధనలు భక్తులకేనా ..?

### -ప్రభుత్వ విఫ్ బీర్ల, దేవస్థాన ఈవోపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆలయంగా మారుస్తున్నారని, క్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ, ఆలయ ఈవో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే గిరి ప్రదక్షిణ ప్రారంభించినట్లుగా ఈవో, స్థానిక ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని, ఎన్నో ఏళ్ళుగా యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండ చుట్టు ఎన్నో ఏళ్ళుగా భక్తులు ప్రతి స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ చేస్తున్నారని, దేవాలయ ఈవో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే వచ్చే సమయం వరకు భక్తులను గిరి ప్రదక్షిణ చేయకుండా ఆపుతున్నారని ఆరోపించారు. స్వాతి నక్షత్రం పురస్కరించుకొని బుధవారం రాత్రి కొండపై ప్రోటోకాల్ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మాధిరిగా ఎంపీ, తన అనుచరులు వినియోగించారని, ఎంపీతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రోటోకాల్ కార్యాలయంలో రాత్రి బస చేయడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడు వీఐపీలు వచ్చిన ప్రెసిడెన్షియల్ సూట్‌లోనే నిద్ర చేసేవారని, కానీ ఇప్పుడు కొత్తగా ప్రోటోకాల్ కార్యాలయంలోని పక్క గదుల్లో ఎంపీ, అనుచరులు నిద్రించడం ఏమిటన్నారు. స్వాతి నక్షత్రం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ నిబంధనలు తుంగలో తొక్కి సంప్రదాయ దుస్తులు లేకుండా గర్భాలయంలోకి వెళ్లారని, నిబంధనలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలు, నాయకులకు వర్తించవా.. భక్తులకేనా అంటూ దుయ్యబట్టారు. ఈ విషయమై ఆలయాధికారులు సీసీ ఫుటేజీ పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, ఆవుల సాయి యాదవ్, దావూద్, యాకూబ్ తదితరులు ఉన్నారు.



## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా సహస్ర నామ అర్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవార్లకు సహస్రనామ అర్చనలు, పారాయణములు, 11వ రోజు తిరుప్పావై పాశుర పఠనము, స్వాతీ నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోగల శ్రీలక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, ఏకాదశి సందర్భంగా శ్రీసత్యనారాయణస్వామివారికి విశేష అర్చనలు, అభిషేకములు, అమ్మ వార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భ జనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబ ండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు. ఏకాదశి ప్రత్యేక అభిషేకములు, స్వాతీ నక్షత్ర ప్రత్యేక అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధి కారులు గుజు జ్జల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరి నాధుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పేద ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదే

### - సిపిఐ వంద వసంతాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని

*చౌటుప్పల్, డిసెంబర్, 26 ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టికే దక్కిందని సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. సిపిఐ వంద వసంతాల వేడుకల్లో భాగంగా చౌటుప్పల్‌లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాల ధ్వంద విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన ఉద్యమాలను నిర్వహిస్తున్న ఘనత సిపిఐ పార్టీదేనన్నారు. ప్రజా సంక్షేమాలకై ఉద్యమాలను నిర్వహించాలన్నారు. గత వందేళ్ల కాలంలో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ మరింత ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేశం, ఎస్.ఎ.రహమాన్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, రొండి నర్సింహా, దాసరి అంజయ్య, నీల భిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, కుంటి పాపయ్య, నరసింహా, యాదయ్య, సత్తిరెడ్డి తదితరులున్నారు.



## యాదగిరీషుని సేవలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

### -గిరిప్రదక్షిణ చేసిన ఎంపీ చామల, ప్రభుత్వ విఫ్ బీర్ల

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో గిరిప్రదక్షిణ అంగరంగ వైభోవోపేతంగా కోలాహలంగా భక్తులు లక్ష్మీ నరసింహుడి నామస్మ రణలతో గిరిప్రదక్షిణ కొనసాగింది. గురువారం ఉదయం గిరిప్రదక్షి ణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సామూహిక గిరిప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మాణం చేసిన యధారుషి, ప్రహ్లాద మండలపాలను ప్రారంభించారు. అనంతరం భక్తుల తో కలసి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామి లడ్డుప్రసాదం అందజేశారు.



## కేసులు సత్వర పరిష్కారం జరిగేలా చూడాలి...!

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

*మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

స్టేషన్ పరిధిలో జరిగే నేరాల నివారణ, కేసుల సత్వర పరిష్కారం చేసి బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు సిబ్బందిని ఆదేశించారు. గురువారం



మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో జరిగిన నేరాల వివరాలు, తీసుకున్న చర్యలపై సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సామాగ్రి పరిశీలన చేశారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. స్టేషన్ లోని వివిధ విభాగాల పనితీరుపై కూలంకషంగా విశ్లేషించారు. ఇప్పటి పలు కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ పి. నాగార్జున, ఎస్సై రాంబాబులను అభినందించారు. పనితీరు మరింత మెరుగుపరచుకొని శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కృషి చేయాలని తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి ఫోటో సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.హరీష్ రెడ్డి, ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు మట్టయ్య. సిబ్బంది నాగిరెడ్డి గఫూర్ పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364